


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 92 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 12 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## బీజేపీ ఆపరేషన్ - అమరావతి వయా తెలంగాణ..!!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** బీజేపీ పక్క వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తున్న వేళ తెలుగు రాష్ట్రాల పైన గురి పెట్టింది. దక్షిణాదిన బీజేపీ ప్రస్తుతం సొంతంగా ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది. దీంతో, జమిలికి ముందే తమ తాజా వ్యూహాలకు కార్యాచరణ ప్రారంభించింది. బీజేపీ తీసుకున్న తాజా నిర్ణయం వెనుక ఆసక్తి కర సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. బీజేపీ కొత్త ప్లాన్ బీజేపీ జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తూనే.. కొత్త వ్యూహాలు తెర మీదకు తెస్తోంది. జమిలికి వెళ్లే దక్షిణాది నుంచి సీట్లు పెంచుకునే ఎత్తుగడలు ప్రారంభించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో.. తెలంగాణలోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సామాజిక సమీకరణాలు కీలకం కావటంతో..ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా బీజేపీ నుంచి

మిగతా 2

## భారతీయులకు షాక్.. వారిని పంపుతామన్న ట్రంప్..!

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే దేశంలో అక్రమ వలసదారులను పంపించేస్తామని చెప్పారు. ఇటీవల ఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికాలో నివసిస్తున్న పత్రాలు లేని వలసదారులందరినీ వెళ్లగొడతామని స్పష్టం చేశాడు. చాలా మంది అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నారని గుర్తు చేశారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను బహిష్కరించడం ద్వారా ప్రభుత్వం ప్రణాళికను ప్రారంభిస్తుందని స్పష్టం చేశారు. కొన్ని దేశాల జైళ్ల నుంచి నేరస్థులు నేరుగా అమెరికాకు వస్తున్నారని చెప్పారు. అలాంటి 13,099 మంది నేరస్థులు అమెరికా వీధుల్లో స్వేచ్ఛగా తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఈ

మిగతా 2







## పెత్తందార్లం కాదు... ప్రజా సేవకులం

- ‘పీపుల్ ఫస్ట్’ మన విధానం.. హెల్తీ, వెల్తీ, హ్యాపీ మన నినాదం
- మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం..
- వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా
- గూగుల్‌తో ఎంవోయూ గేమ్ చేంజర్..
- 13న స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్ విడుదల
- పాలనలో మరింత వేగం పెంచుదాం
- రెండవ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుడిలా పనిచేయాలని, ‘పీపుల్ ఫస్ట్’ అనేది మన విధానమని, ‘హెల్తీ-వెల్తీ-హ్యాపీ’ మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లతో అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం,



### కాంగ్రెస్‌తో పొత్తుపై
## తేల్చేసిన కేజ్రీవాల్
### ఢిల్లీ ఎన్నికల్లో ఫుల్ క్లారిటీ..!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల తర్వాత పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోరు సాగింది. కానీ త్వరలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం మరోసారి కాంగ్రెస్, బీజేపీ కంటే ఆప్ ప్రభావం ఎక్కువగా ఉండబోతోంది. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేసే అవకాశాలున్నాయన్న ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. దీనిపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇవాళ క్లారిటీ ఇచ్చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-ఆప్ మధ్య సీట్ల పంపకాల చర్చలు తుది దశకు చేరుకున్నాయన్న ప్రచారం కొన్ని రోజులుగా సాగుతోంది. తొలుత ఒంటరిగా పోటీ చేస్తానని ప్రకటించిన ఆప్.. ఆ తర్వాత పొత్తులో భాగంగా కాంగ్రెస్ కు 15 సీట్లు ఇచ్చేందుకు అంగీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై స్పందించిన అరవింద్ కేజ్రీవాల్ అలాంటిదేమీ లేదని తేల్చి

మిగతా 2

### అధికారులకు పవన్
## స్ట్రాంగ్ వార్నింగ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం జరిగిన ఏపీ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బుధవారం జరిగిన ఏపీ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోందని, స్వయానా మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి సీజ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇసుకను స్ట్రీమ్ లైన్ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇన్నేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 10 లక్షల కోట్ల అప్పులు

మిగతా 2

## పవన్ ఎందుకు వెళ్లలేదు




### చంద్రబాబుపై జగన్ కీలక వ్యాఖ్యలు..!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ కూటమి ప్రభుత్వం పై పోరుబాట ప్రకటించారు. ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేక ఉందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై బాదుడు ప్రారంభించిందని పేర్కొన్నారు. నెలకో అంశం తీసుకొచ్చి నిందలు వేస్తున్నారని ఆగ్రహం

మిగతా 2

### ఇక పాఠ్యపుస్తకాల్లో
## ‘జయ జయహే తెలంగాణ’



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించే పాఠశాల పాఠ్య పుస్తకాల్లో ఈసారి రాష్ట్ర గేయాన్ని చేర్చాలని నిర్ణయించింది. వచ్చే విద్య సంవత్సరం(2025-26)

మిగతా 2


### ఏపీలో ఇంటర్మీడియట్
## పరీక్షల షెడ్యూల్ విడుదల



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డ్ విడుదల చేసింది. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు 2025 మార్చి 1 నుంచి ప్రారంభమవుతాయి. మార్చి 1 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ మొదటి సంవత్సరం

మిగతా 2

### గూగుల్ టాప్ 10
## సెర్చింగ్ పీపుల్
### పవన్, పూనమ్ కు చోటు!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** 2024లో గూగుల్ లో భారతీయులు అత్యధికంగా వెతికిన అంశాల జాబితాను ప్రచురించారు. ఈ సందర్భంగా ఆసక్తికర విషయాలు తెరపైకి వచ్చాయి. గూగుల్ సెర్చ్ లో నిత్యం ఏదో ఒకటి వెతుకుతూనే ఉంటారు. దాదాపు ఏ విషయం కోసమైనా గూగుల్ పైనే అధారపడతున్నారని చెబుతుంటారు. సినిమా వివరాలు, మ్యాచ్ ఫలితాలు, వ్యక్తుల గురించిన విషయాలు, టూరిజం గురించిన అన్వేషణ, మొదలైనవన్నీ గూగుల్ లోనే సెర్చ్ చేస్తుంటారు! అంతలా మనిషి గూగుల్ పై ఆధారపడ్డారని అంటుంటారు. ఈ క్రమంలో 2024లో గూగుల్ లో భారతీయులు అత్యధికంగా వెతికిన అంశాల జాబితాను ప్రచురించారు. ఈ సందర్భంగా ఆసక్తికర విషయాలు తెరపైకి వచ్చాయి. ఈ క్రమంలో... ఈ ఏడాది అత్యధికంగా వెతికిన వాటిలో ఐపీఎల్, టీ20 వరల్డ్ కప్, ప్రో కబడ్డి లతో పాటు సార్వత్రిక ఎన్నికలు, రతన్ టాటా గురించి ఎక్కువగా సెర్చ్ చేశారు. ఇక వ్యక్తుల విషయానికొస్తే... వినేశ్ పోగాట్, నితీష్ కుమార్, హార్ధిక్ పాండ్యా, పవన్ కళ్యాణ్, పూనమ్ పాండే మొదలైన వారి గురించి ఎక్కువగా సెర్చ్ చేసినట్లు చెబుతున్నారు. సినిమాల విషయానికొస్తే... స్త్రీ2, కల్కి

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## పోర్టుల కబ్జా - పాలక పార్టీల పాపాలు

కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్ లోని వాటాలను వైసిపి ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాక్కోవటం, రేషన్ బియ్యం అక్రమ రవాణా, అదానీ సోలార్ విద్యుత్ ముడుపుల వ్యవహారం గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. పాలక పార్టీలు వివిధ పేర్లు, ఒప్పందాలు, బదిలీలు, సంక్షేమం పేర సంపదను, ప్రజల ఆస్తులను ఎలా కొల్లగొడుతున్నాయో, అధికారాన్ని అడ్డం పెట్టుకుని తమ బినామీలకు, ఆప్తులకు, క్రోనీలకు ఆస్తులను ఎలా కట్టబెడుతున్నాయో, పేదల రేషన్ బియ్యాన్ని సైతం ఎలా బొక్కేస్తున్నాయో ప్రజలకు తేటతెల్లం చేస్తున్నాయి. కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్ మాదిరిగానే రాష్ట్రంలోని గంగవరం, కృష్ణపట్నం పోర్టులను అదానీ దౌర్జన్యంగా తన వశం చేసుకున్నారు. అదానీ భారీ అక్రమాలపై విచారణ జరుపుతామని రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం మాట వరుసకు కూడా అనడం లేదు. అదానీ సోలార్ విద్యుత్ ముడుపులపై కూడా నోరు విప్పటం లేదు. ఎందుకని? రాష్ట్రంలో ఏలినవారు, ఏలుతున్న వారు పార్టీలుగా వేరైనా ప్రజల ఆస్తులను లూటీ చేయడంలోనూ, కార్పొరేషన్లకు, క్రోనీలకు కట్టబెట్టటంలో వీరి మధ్య ఎలాంటి తేడా లేదు. కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్ ఘటనలతో పాటు గంగవరం, కృష్ణపట్నం పోర్టుల బదలాయింపు పర్వంలో పాలక పార్టీల బండారాన్ని పరిశీలిద్దాం. కాకినాడ సీ పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ (కె.ఎస్.పి.ఎల్)ను, కాకినాడ సెజ్‌లో ఉన్న వాటాలను వైసిపి ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి అండతో వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో సంస్థ యజమాని శరత్ చంద్రారెడ్డి భయపెట్టి బలవంతంగా బదలాయింపు చేసు కున్నారని వాటి యజమాని కర్నాటి వెంకటేశ్వర రావు సిబిఐకి ఫిర్యాదు చేశారు. కాకినాడ సీ పోర్టు లోని రూ.2500 కోట్ల విలువగల వాటాలకు రూ.494 కోట్లు, కాకినాడ సెజ్‌లో వున్న రూ.1109 కోట్లు విలువ చేసే వాటాలకు కేవలం రూ.12 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. భయపెట్టి సంతకాలు చేయించుకొని ఆస్తులను బదలాయించుకున్నారని తెలిపారు. ఇప్పుడు ఈ అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి విచారణ చేపట్టింది. అయితే ఇక్కడ కొన్ని విషయాలను మనం పరిశీలిస్తేనే ఈ అడ్డగోలు దోపిడీకి మూలం, బలవంతపు బదలాయింపులు, ఏ పార్టీ ఏమేం చేసింది, ప్రజల సంపదను యథేచ్ఛగా అభివృద్ధి పేర ఎలా కొల్లగొడుతున్నారో అర్థమౌతుంది. కాకినాడ సీ పోర్టును 1997లో రాష్ట్ర ప్రభుత్వం రూ.350 కోట్లతో తన సొంత నిధులతో నిర్మించింది. ఆ తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగానే కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి 22 శాతం స్థూల రాబడిలో వాటాకి పరిమితమై ఒప్పందం చేసుకొని కారుచౌకగా 1999లో ఈ పోర్టును కార్నాటి వెంకటేశ్వరరావుకి ధారాదత్తం చేశారు. అప్పుడు ఆయన టిడిపికి చెందిన వ్యక్తిగా ప్రచారం జరిగింది. వాస్తవంగా అవినీతికి, ప్రజల ఆస్తుల లూటీకి ఇక్కడే బీజం పడింది. ఈ పోర్టును ప్రైవేటీకరించటాన్ని నాటి యాంకరేజ్ పోర్టు కార్మికులు తీవ్ర ఉద్యమం చేపట్టారు. ప్రైవేటీకరణ చర్యల వల్ల ఉపాధి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో యాంకరేజ్ పోర్టు నిర్వహిస్తున్న కార్గో హ్యాండ్లింగ్ సరుకులను ప్రైవేట్‌పరం చేసిన కాకినాడ సీ పోర్టులో ఎగుమతి చేయరని ఒప్పందం చేశారు. ఆ సరుకులు మినహా కొత్త కార్గోకి మాత్రమే పరిమితం అవుతుందని హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ హామీని అధికారంలో ఉన్న పార్టీల అండతో ఉల్లంఘించి చివరికి కేవలం బియ్యం ఎగుమతికే యాంకరేజ్ పోర్టును పరిమితం చేసి వేలాది మంది ఉపాధిని దెబ్బతీశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత కాకినాడ సీ పోర్టును కర్నాటి వెంకటేశ్వరావు నుండి బలవంతంగా వైసిపి రాజకీయ, పెట్టుబడిదారీ ముఠా గుంజుకుంది. ఇక్కడ మరో విషయాన్ని కూడా అర్థం చేసుకోవాలి. అభివృద్ధి, పారిశ్రామికీకరణ, ఉపాధి పేర కాకినాడ సెజ్‌ను, దీనికి అనుబంధంగా మరో ఎస్ఇజెడ్ పోర్టు నిర్మాణాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ఇందుకు 10,500 ఎకరాల భూములను రైతుల నుండి బలవంతపు సేకరణకు తెరలేపారు. ప్రజలు ఈ భూ దోపిడిని తీవ్రంగా ప్రతిఘటించారు. 2014 ఎన్నికల్లో సెజ్‌కి భూములు



తీసుకోబోమని చంద్రబాబు నాయుడు ప్రజలకు వాగ్దానం చేసినా౩౦%తీరా గెలిచాక వారి ప్రభుత్వం బలవంతపు భూసేకరణను పాల్పడింది. 2019 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జగన్ మోహన్ రెడ్డి కూడా చంద్రబాబు వలె మాట ఇచ్చి రైతులను మోసం చేశారు. చివరకు జరిగిందేమిటి? కాకినాడ సెజ్ భూమి మొత్తం 10,500 ఎకరాలు కర్నాటి వెంకటేశ్వరావు, జిఎంఆర్‌కి కట్టబెట్టారు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

### బీజేపీ ఆపరేషన్

బీసీ నేత ఆర్ క్రిష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వటం వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఎస్సీ వర్గీకరణ ..బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బీజేపీ ఓటింగ్ శాతం..సీట్లు పెంచుకుంది. తెలుగు రాష్ట్రాల పై గురి దీంతో, తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఓటింగ్ పైన పట్టు సాధించేందుకు క్రిష్ణయ్య కు రాజ్యసభ సీటు కేటాయించినట్లు స్పష్టం అవుతోంది. తెలంగాణలో కొత్తగా బీజేపీ అధ్యక్షుడిగానూ బీసీ నేతకే అవకాశం ఇవ్వనున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. తెలంగాణలో ఇప్పటికే బీజేపీ నుంచి పలువురు బీసీ నేతలు ఎంపీలుగా ఉన్నారు. ఓబీసీ విభాగం అధ్యక్ష బాధ్యతలు తెలంగాణ నేతకే అప్పగిం చారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బలం చాటాలనే లక్ష్యంతో బీజేపీ అడుగులు వేస్తోంది. ఇటు ఏపీలో టీడీపీ – జనసేన మద్దతు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో.. హైదరాబాద్ లోనూ ఆ రెండు పార్టీల మద్దతు కలిసి వస్తుందని అంచనా వేస్తోంది. పొత్తులు – బలోపేతం ఇందు కోసం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఏపీలోని మూడు పార్టీల కూటమి కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకించి ఏపీ విషయంలో సానుకూలంగా స్పందిస్తోంది. ఏపీలో టీడీపీ, జనసేన పొత్తు కారణంగా ఆ రెండు పార్టీలకు మద్దతుగా నిలుస్తున్న రెండు ప్రధాన సామాజిక వర్గాల మద్దతు పరోక్షంగా ఉండటంతో.. ఇప్పుడు బీసీ వర్గాల పైన గురి పెట్టింది. అందులో భాగంగా ఏపీకి సైతం బీసీ వర్గానికి చెందిన నేతనే ఏపీ బీజేపీ పగ్గాలు అప్పగిస్తారని సమాచారం. ఈ క్రమంలో రానున్న రోజుల్లో మరిన్ని ఆసక్తికర నిర్ణయాలు ఉండే అవకాశం కనిపిస్తోంది.

### భారతీయులకు షాక్..

ప్రమాదకర వ్యక్తులను మన దేశంలో ఉండనివ్వకూడదని స్పష్టం చేశారు. వారిని తక్షణం వెళ్లగొట్టాలని తేల్చిచెప్పారు. ట్రంప్ తన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారుల సమస్యను హైలైట్ చేశారు. అధ్యక్ష ఎన్నికలలో పత్రాలు లేని వ్యక్తులు ఓటు హక్కు కల్పించారని ఆరోపించారు. రాజ్యాంగ సవరణపై కూడా ఆయన మాట్లాడారు. అమెరికాలో ఉండాలనుకునేవారు తమ దేశాన్ని ప్రేమించాలని స్పష్టం చేశారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ అంటే ఏమిటో చెప్పగలగాలని అన్నారు. అమెరికాకు అక్రమంగా వలస వచ్చిన తల్లిదండ్రుల సంతానం (డ్రీమర్స్)లో చాలామంది ఇక్కడే పుట్టి పెరిగారని గుర్తు చేశారు. వారిలో చాలామంది గొప్ప ఉద్యోగాలు, వృత్తులు చేస్తున్నారని.. వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. 2022 యూఎస్ జనాభా లెక్కల ప్రకారం దాదాపు 4.8 మిలియన్ల భారతీయ–అమెరికన్లు అమెరికాలో నివసిస్తున్నారు. వీరిలో 34 శాతం లేదా 1.6 మిలియన్లు దేశంలో జన్మించారు. చాలా మంది భారతీయులు గ్రీన్ కార్డ్ పొందడానికి ఇప్పటికే సంవత్సరాలుహా నిరీక్షిస్తున్నారు.

### ప్రజాసేవకులం

ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ప్రాధామ్యాలుగా ఉండాలన్నారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండవ జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి గడిచిన 6 నెలల పాలనపైనా, భవిష్యత్ ప్రణాళికలపైనా చర్చించారు.

మార్పు మొదలైంది.. వెలుగులు చూస్తున్నాం :

ఆరు నెలల్లో మనమంతా రెండోసారి సమావేశం అయ్యామని అయితే మొదటి సమావేశానికి రెండవ సమావేశానికి స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మొదటి సమావేశం నాటికి రాష్ట్రంలో చీకట్లు నెలకొనగా, అవి మెల్లిగా పోయి రెండో సమావేశం కల్లా వెలుగు రావడం మొదలైందని చెప్పారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందని, విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల పైనే అప్పులు–బకాయిలు మిగిల్చి వెళ్లడమే కాదు, రెండేళ్ల పాటు రాష్ట్రానికి వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, సంక్షేమం–అభివృద్ధి వైపు వడిగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని.. ఇలా అన్నింటినీ ఒకొక్కటిగా సరిదిద్దుతున్నామని.. ఇందులో జిల్లాల కలెక్టర్లు చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. పీ 4 పాలసీ, జీరో పావర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించడం %–% రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని సూచించారు.

కూకటి వేళ్లతో సహా తొలగించండి :

గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందని.., ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదని, ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దని, విశ్వసనీయతను – నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి మార్గదర్శనం చేశారు.

నిరూపించుకునే అవకాశమిస్తున్నాం :

పాలనలో కూడా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' రావాలని, ప్రభుత్వ నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాల కలెక్టర్లు ఒకరితో ఒకరు పోటీ పడితేనే ఫలితాలు ఆశించినట్టుగా వస్తాయన్నారు. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు అందరికీ అవకాశం ఇస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాకు ఏడు నియోజకవర్గాలే ఉన్నందున పాలన సులభతరమేనని, మానవ వనరుల అభివృద్ధి నుంచి శాంతి భద్రతల అమలు వరకు అన్నింటా సమర్థత చూపాలన్నారు. డబ్బులు లేవని అభివృద్ధి పనులు ఆపొద్దని, వినూత్నంగా ఆలోచించి ముందుకు సాగాలని, వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి పరిపూర్ణత రావాలన్నారు. పనిచేయని వాళ్లతో పనిచేయించాలని.. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు చెప్పారు.

ఫలితాలు ఆలస్యమైనా కర్తవ్యం మరవొద్దు :

కొన్నిసార్లు ఫలితాలు వెంటనే రాకపోవచ్చని, అలా అని నిరుత్సాహ పడకుండా పనిచేస్తే ఎప్పటికైనా అనుకున్నది సాధిస్తామని... ఇటీవల ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనను ముఖ్యమంత్రి ఇందుకు ఉదహరించారు. లోకేష్ అమెరికా పర్యటన ఫలితంగా ఇప్పుడు రాష్ట్రానికి గూగుల్ వంటి సంస్థ విశాఖపట్నం రావాలని నిర్ణయించిందని చెప్పారు. ఇందుకు సంబంధించి బుధవారం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతతో సహా అందరికీ డిసెంబర్ 11 ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారి, రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. డేటా సెంటర్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ వంటివి వస్తే ప్రపంచం చూపు విశాఖ వైపు ఉంటుందన్నారు. నాలెడ్జ్ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి అనుకుంటున్నామని, ఆర్టీజీఎస్‌తో గూగుల్‌ని అనుసంధానం చేస్తున్నట్టు, ఇది ప్రభుత్వంలో పెద్ద మార్పు తీసుకువస్తుందని అన్నారు.

మారిన పరిస్థితులతో భారీగా పెట్టుబడులు :

అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై 7 శ్వేత పత్రాలు విడుదల చేశామని, 20 పాలసీలు తీసుకువచ్చామని.. ఇవన్నీ చూసి రూ. 4 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, వీటి ద్వారా 4 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని వివరించారు. అమరావతి అభివృద్ధికి రూ. 31 వేల కోట్లు సమకూర్చామని, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

పింఛన్ల పంపిణీలో మనదే రికార్డు :

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా 64 లక్షల మంది పేదలకు పింఛన్లు ఇస్తున్నామని, ప్రతీ ఏడాది 33 వేల కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దీపం -2 కింద ఇప్పటికే 40 లక్షల సిలండర్లు పేద కుటుంబాలకు అందించామని అన్నారు. రాష్ట్రంలో 199 అన్న కేంటిన్లు ఏర్పాటు చేశామన్నారు. 43 వేల పాఠశాలల్లో కోటి 20 లక్షల మందితో నిర్వహించిన పేరెంట్స్ %–% టీచర్స్ మీటింగ్ విజయవంతమైందని, 16 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

రెవెన్యూ సదస్సులతో శాశ్వత పరిష్కారం :

ప్రజల నుంచి మనకు వచ్చే వినతుల్లో అత్యధికంగా 60 శాతం భూసంబంధితమైనవే ఉంటున్నాయని అందుకే భూ సమస్యలు పరిష్కరించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టును తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పదే పదే అర్జీలు పట్టుకుని తిరిగే పరిస్థితి పోవాలని, బాధిత వర్గాలకు ఎలా న్యాయం చేయాలనేది అధికారులు ఆలోచించి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రస్తుతం పని చేస్తున్న విధానంతో మార్పు రాదని, తనకు వచ్చిన అర్జీని ఆర్డీవో తాసీల్దార్‌కు పంపితే సమస్య పరిష్కరించినట్లు కాదన్నారు. సంతృప్తికరమైన పరిష్కారం చూపితేనే ప్రజల నుంచి సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల్లో వ్యతిరేకత మొదలు అవుతుందన్నారు.

సంక్రాంతి కల్లా రహదారుల మరమ్మతులు :

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఐదేళ్లలో పాడైన రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తున్నామని.. సంక్రాంతి కల్లా గుంతలు పూడుస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్ సాయంతో విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగును కనుగొన్నామని, సాయిల్ టెస్టింగ్, సాయిల్ హెల్త్ వంటి వాటికి కూడా టెక్నాలజీ సాయం తీసుకుంటామన్నారు.

స్వర్ణాంధ్ర -2047 విజన్‌తో పాలన :

స్వర్ణాంధ్ర విజన్ %–% 2047ను ఈనెల 13న ఆవిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ స్థాయిలో విజన్ రూపొందించామని దాని ఆధారంగా పాలన సాగాలన్నారు. 15 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు ఫలితాలు రాబట్టాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా, మంత్రులు హాజరయ్యారు.

### తేల్చేసిన కేజ్రివాల్

చెప్పేశారు. కాంగ్రెస్ తో పొత్తుకు అవకాశమే లేదని కేజ్రివాల్ క్లారిటీ ఇచ్చారు. మొత్తం 70 నియోజకవర్గాలు ఉన్నాయి ఢిల్లీ అసెంబ్లీలో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మేజిక్ ఫిగర్.. 36. 2013లో దేశ రాజధానిలో జెండా పాతింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఇప్పటివరకూ చెక్కు చెదరట్లేదా పార్టీ ఓటుబ్యాంక్. 1998లో చివరిసారిగా భారతీయ జనతా పార్టీ ఢిల్లీని పాలించింది. 2013లో కాంగ్రెస్ ఇక్కడ అధికారాన్ని కోల్పోయింది. అప్పటి నుంచీ ఈ రెండు పార్టీలను కాదని ఆమ్ ఆద్మీకే పట్టం కడుతూ వస్తోన్నారు ఢిల్లీ ఓటర్లు. భారీ మెజారిటీతో ఆప్ అభ్యర్థులను గెలిపిస్తూ వస్తోన్నారు. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్‌కు ఏ మాత్రం కొరుకుడు పడట్లేదు హస్తినాపురి. ఈ సారి ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నాయి ఈ రెండు పార్టీలు. అదే సమయంలో అధికారాన్ని నిలబెట్టుకోవడానికీ పక్కా వ్యూహాలను పన్నుతోంది అధికార ఆమ్ ఆద్మీ పార్టీ. వరుసగా మూడోసారి అధికారాన్ని అందుకోవడానికి ఉవ్విళ్లూరుతోంది. దేశ రాజధానిపై తనకు ఉన్న పట్టును నిరూపించుకోవడానికి శాయశక్తులా ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే పాదయాత్రకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మరో అడుగు ముందుకు పడింది. కాంగ్రెస్‌తో సీట్లు పంపకాలు ఓ కొలిక్కి వచ్చినట్టే కనిపిస్తోంది. ఆ పార్టీకి 15 సీట్లను కేటాయించడానికి ఆమ్ ఆద్మీ పార్టీ అగ్ర నాయకత్వం అంగీకరించినట్లు తెలుస్తోంది. అలాగే- ఇండియా బ్లాక్ భాగస్వామ్య పక్షాలకు ఒకటి లేదా రెండు నియోజకవర్గాలను ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొత్తం 70 నియోజకవర్గాల్లో ఏఏ స్థానాలను కాంగ్రెస్, ఇతర ఇండియా బ్లాక్ పార్టీలకు కేటాయించాలనే విషయంపై ఇంకా తేల్చాల్సి ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేల సంఖ్య భారీగా ఉన్న నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఏ స్థానాలను వదులుకుంటుంది? పొత్తు వల్ల టికెట్లు కోల్పోవాల్సి వచ్చే నాయకులు ఎలా స్పందిస్తారు? విషయాలపై అంతర్గతంగా చర్చలు సాగిస్తోంది ఆప్. పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకూడదని కేజ్రీవాల్ భావిస్తోన్నారు. అలాగే- కాంగ్రెస్ కూడా దాదాపుగా ఇదే నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు కనిపిస్తోంది. ఫలితంగా కనీసం అయిదారు సీట్లు కేటాయింపుల్లో ప్రతిష్ఠంభన ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగానే పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రివాల్ తేల్చిచెప్పేసారు. తమ సొంత బలంతోనే ఆప్ ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేయబోతోందని కేజ్రివాల్ ఎక్స్ లో వెల్లడించారు. అలాగే కాంగ్రెస్ తో పొత్తుకు ఎలాంటి అవకాశం లేదని కూడా తేల్చిచెప్పారు. దీంతో కాంగ్రెస్–ఆప్ మధ్య పొత్తు లేదని తేలిపోయింది. ఇప్పటికే ఆప్ ఢిల్లీ ఎన్నికల కోసం రెండు విడతలుగా అభ్యర్థుల జాబితాల్ని కూడా విడుదల చేసింది.

### సెర్చింగ్ పీపుల్

12 ఫెయిల్ వంటి వాటి గురించి ఎక్కువగా సెర్చ్ చేసినట్లు గూగుల్ వెల్లడించింది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం...! గూగుల్ టాప్ 10 సెర్చింగ్ – ఓవరాల్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ టీ20 వరల్డ్ కప్ భారతీయ జనతా పార్టీ రతన్ టాటా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రో కబడ్డీ లీగ్ ఇండియన్ సూపర్ లీగ్ గూగుల్ టాప్ 10 సెర్చింగ్ – వ్యక్తులు: వినేశ్ ఫోగాట్ నితీశ్ కుమార్ చిరాగ్ పాశ్వాన్ హార్దిక్ పాండ్యా పవన్ కల్యాణ్ శశాంక్ సింగ్ పూనమ్ పాండే రాధికా మర్చంట్ అభిషేక్ శర్మ లక్ష్య సేన్ గూగుల్ టాప్ 10 సెర్చింగ్ – సినిమాలు: స్త్రీ2 కల్కి 12 ఫెయిల్ లాపటా లేడీస్ హను–మాన్ మహారాజ మంజుమల్ బాయ్స్ ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ సలార్ ఆవేశం గూగుల్ టాప్ 10 సెర్చింగ్ – 'షో'లు: హీరామండి మీర్జాపూర్ లాస్ట్ ఆఫ్ అజ్ బిగ్ బాస్ 17 పంచాయత్ క్వీన్ ఆఫ్ టియర్స్ మ్యారీ మై హస్బెండ్ కోట ఫ్యాక్టరీ బిగ్ బాస్ 18 3 బాడీ ప్రాబ్లమ్స్

### పవన్ ఎందుకు వెళ్లలేదు

వ్యక్తం చేసారు. ప్రతీ కార్యకర్త సోషల్ మీడియా ఎకౌంట్ కలిగి ఉండాలని జగన్ కేడర్ కు పిలుపునిచ్చారు. పవన్ ఎందుకు వెళ్లలేదు ప్రకాశం జిల్లా వైసీపీ నేతలతో జగన్ సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం పైన కీలక వ్యాఖ్యలు చేసారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావటం లేదని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలన పైన ఆరు నెలల కాలంలోనే ప్రజల్లో ఆగ్రహం కనిపిస్తోందని విశ్లేషించారు. ప్రతీ నెల ఒక అంశం తీసుకొచ్చి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు హామీలు అమలు చేయలే క డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. బియ్యం రవాణా అంశంలో కూటమి నేతల ప్రచారం పైన జగన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆర్థిక మంత్రి పయ్యావుల సొంత వియ్యంకుడు బి య్యాన్ని ఎగుమతి చేస్తున్నా... కానీ, ఆ షిప్ దగ్గరకు మాత్రం డిప్యూటీ సీఎం వెళ్లలేదని చెప్పారు. నాడు అలా – నేడు ఇలా బియ్యం ఎగుమతిలో ఏపీ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని జగన్ పేర్కొన్నారు. దశాబ్దాలుగా బియ్యం ఎగుమతులు ఇక్కడ నుంచే జరుగుతున్నాయని వెల్లడించారు. పయ్యావుల వియ్యంకు డు బియ్యం ఎగుమతుల్లో నంబర్ వన్ గా జగన్ చెప్పుకొచ్చారు. చంద్రబాబు వస్తూనే విద్యుత్ ఛార్జీలు పెంచారని జగన్ ఆరోపించారు. గ్రామీణ రోడ్లపై కూడా ట్యాక్స్‌లు వేసే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు సంపద సృష్టి అంటే.. బాదుడే బాదుడని ఎద్దేవా చేసారు. తమ హయాంలో మెడికల్ కాలేజీల రూపంలో, పోర్టుల రూపంలో మనం సంపద సృష్టించామని.. వీటిని పద్దతి ప్రకారం అమ్మే కార్యక్రమం పెట్టాడని మండిపడ్డారు. ప్రతీ ఒక్కరికీ సోషల్ మీడియా ఖాతాలు వెలిగొండ రెండు టన్నెల్స్ పూర్తి చేశామని జగన్ గుర్తు చేసారు. ఆర్ అండ్ అర్ కింద డబ్బులు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈనెల 13న రైతు సమస్యలపైన, కరెంటు ఛార్జీలపైన ఈనెల 27న, అలాగే ఫీజు రియింబర్స్‌మెంట్ కోసం జనవరి 3న పోరుబాట లో భాగంగా నిరసన కార్యక్రమం చేస్తున్నామని జగన్ వివరించారు. దుష్ప్రచారం చేయడాన్ని ఒక పనిగా పెట్టుకున్నారని.. దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్టీలో ప్రతీ ఒక్కరికీ సోషల్ మీడియా ఖాతా ఉండాలని సూచించారు. అన్యాయం జరిగితే దాని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించాలని జగన్ పార్టీ నాయకులకు సూచించారు.

### స్ట్రాంగ్ వార్నింగ్

పాలైందని, అధికారులకు కనీసం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ షిప్‌లో ఏపీలో సుస్థిర పాలనను అందిచేందుకు అంతా సహకారం అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

### 'జయ జయహే తెలంగాణ'

ఒకటి నుంచి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాల ముద్రణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో విద్యాశాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గేయంగా ప్రకటిస్తూ తెలంగాణప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్ర గేయాన్ని పాఠ్య పుస్తకాల్లో చేరుస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి చెప్పారు. ప్రస్తుతం పుస్తకాల్లో జనగణమన, వందేమాతరం, ప్రతిజ్ఞ లతోపాటు జయజయహే తెలంగాణ గేయాన్ని కూడా ముద్రించనున్నారు. తెలుగు, సాంఘిక శాస్త్రం లాంటి కొన్ని సబ్జెక్టుల పుస్తకాల్లో తెలంగాణ తల్లి రూపాన్ని కూడా ముద్రించనున్నారు. దీనిపైనా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, ఈసారి మాత్రం పాత సిలబస్‌నే కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగేళ్ల క్రితం ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే, స్కూల్ విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తెలుగు–ఇంగ్లీష్, హిందీ–ఇంగ్లీష్, ఉర్దూ–ఇంగ్లీష్ ఇలా రెండేసి భాషల్లో పుస్తకాలను ముద్రిస్తున్నారు. పిల్లలకు పుస్తకాల బరువు పెరుగుతోందని భావించి.. భాషేతర పుస్తకాలను భాగాలుగా చేసి విద్యార్థులకు అందిస్తున్నారు. అయితే, పాత సిలబస్‌తోనే వచ్చే విద్య సంవత్సరం కూడా పుస్తకాలను ద్విభాషల్లోనే ముద్రించనున్నారు.

### పరీక్షల షెడ్యూల్ విడుదల

పరీక్షలు నిర్వహించనున్నారు. వచ్చే మార్చి 3వ తేదీ నుంచి మార్చి 20 వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు జరుగుతాయి. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. మొదట పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి నారా లోకేష్.. ఆ తర్వాత ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను రిలీజ్ చేశారు. విద్యార్థులు ప్రిపరేషన్‌పై దృష్టి సారించేందుకు, సరిగా ప్లాన్ చేసుకునేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అన్నారు. ఒత్తిడికి గురికాకుండా ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ మంచి ఫలితాలు సాధించేందుకు ప్రయత్నించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఒత్తిడి తగ్గించేలా రోజు విడిచి రోజు పరీక్ష ఉండేలా ప్రణాళిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ ఈ సందర్భంగా నారా లోకేష్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా :** వచ్చే ఏడాది మార్చి 17 నుంచి 31 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్నారు. విద్యార్థులకు ఒత్తిడి లేకుండా రోజు విడిచి రోజు పరీక్ష ఉండేలా జాగ్రత్త తీసుకున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులు ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధిస్తారని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ డిసెంబర్/12/2024


www.viswamvoice.com

### కిశోరి వికాసంపై
# తొమ్మిది నెలల కార్యాచరణ

**శంఖవరం ఐసిడిఎస్ సిడిపోవో పద్మావతి పిలుపు... శంఖవరంలో కిశోరి వికాసం శిక్షకులకు శిక్షణ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కిశోరి వికాసంపై వరుసగా తొమ్మిది నెలల కాలం పాటు కార్యాచరణ నిర్వహించాలని ఐసిడిఎస్ సిడిపీవో పద్మావతి పిలుపును ఇచ్చారు. కిశోరి వికాసంలోని 36 అంశాలనూ వారానికి ఒకటి చొప్పున నెలకు నాలుగు అంశాలు లెక్కన మొత్తం తొమ్మిది నెలల కార్యాచరణను శిక్షకులు అమలు చేయాలని ఆమె వివరించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహాల నిషేధ నియమాలు 2023, కోశోరి వికాసం అంశాలపై యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ – యునిసెఫ్) మార్గదర్శకాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి శిక్షకులకు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండలంలోని పంచాయితీ, సచివాలయాల కార్యదర్శులు, వీఆర్వోలు, మండల ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఆసుపత్రుల ఏ.ఎన్.ఎంలు, ఎం.ఎల్.హెచ్.పీలు, గ్రామాల మహిళా శక్తి సంఘాలు, అంగన్వాడీ కార్యకర్తలు వంటి ఆరు ప్రభుత్వ శాఖల అధికారులకు శంఖవరంలోని ఆర్య వైశ్య కల్యాణ మండపంలో శంఖవరం, రౌతులపూడి మండలాల ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ. తేపర్తి దేవీ రత్న పద్మావతి నేతృత్వంలో ఈ శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా కిశోరి వికాసం పథకం అమలు, లక్ష్యాలు, మార్గదర్శకాల అనుసరణ అంశాలపై ప్రధానంగా ఆమె ప్రారంభోపన్యాసం చేసారు. ఈ శిక్షణకు ఒక్కో గ్రామం నుంచి ఒక్కో ప్రభుత్వ శాఖ నుంచి ఉద్యోగిని ఎంపికచేసి వారికి శిక్షణ ఇచ్చామని చెప్పారు. వీరి ద్వారా ఈ శిక్షణాంశాలను ఆయా శాఖల మిగతా ఉద్యోగులకు బోధించడం, తదుపరి వాటిని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, ఆపై అమలుపై ప్రత్యక్ష పర్యవేక్షణ ఉంటుందని ఆమె వివరించారు. అందువల్ల యూనిసెఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఈ పథకాన్ని విజయవంతం చేయాలని రత్నపద్మావతి పిలుపును ఇచ్చారు. బాల్య వివాహాల నిర్మూలన చట్టం పరిచయం, కిశోరి వికాసం 36 అంశాలపై కాకినాడ జిల్లా డిసిపీఓ. సి.హెచ్. వెంకటరావు, ఉన్నత విద్య, కెరీర్ గైడెన్స్ పై కత్తిపూడి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుని స్వరాజ్య లక్ష్మి, కౌమార దశలలో బాలికల ఆరోగ్య సమస్యలు, నివారణపై శంఖవరం ప్రభుత్వ ఆస్పత్రి ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్, సంపూర్ణ పోషణపై కాకినాడ ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి న్యూట్రీషనిస్ట్ ప్రియాంక, కౌమార బాలికల నెలవారీ ఋతుక్రమ వ్యక్తిగత పరిశుభ్రతపై శంఖవరం ప్రభుత్వ ఆస్పత్రి ఎం.ఎల్.హెచ్.పి. రత్నశ్రీ, హ్యూమన్ ట్రాఫికింగ్, బాలికలపై జరిగే



సైబర్ క్రైమ్ పై అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్సై జి.శ్రీహరిబాబు, మండల న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు బుగతా శివ, అవసరాల దేవి, కూచిమంచి సూర్య ప్రకాష్, స్వీయ రక్షణ, యోగ అంశాలపై అన్నవరం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి గౌతమి, ఇన్స్టిట్యూషనల్ కేర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.శ్రీనివాస్, 1098 జిల్లా కో ఆర్డినటర్ బి.శ్రీనివాస్, శంఖవరం ఎంపీడీఓ. ఎస్.ఎస్.శర్మ, మండల విద్యాశాఖాధికారి టి.గోవింద్, ఐసిడిఎస్ శంఖవరం, కత్తిపూడి ఈఓలు వింజమూరి అరుణశ్రీ , బి.వెంకట రజని కూలంకషంగా శిక్షకులకు వివరించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం శిక్షకులు అందరూ వివిధ సామాజిక అంశాలపై బృంద చర్చా గోష్ఠిని నడిపారు. ఈ శిక్షణలో పాల్గొన్న అందరికీ ధృవపత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి ఈవోపీఆర్డీ వాడ్రేవు చక్రవర్తి, కత్తిపూడి గ్రేడ్ 1 కార్యదర్శి యాళ్ళ భవానీ శంకరుడు, శంఖవరం వెలుగు సిసి. అల్లూరి వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రినీ ఏరియా ఆసుపత్రిగా
# మార్చడానికి తక్షణ చర్యలు తీసుకుంటా

**ఎమ్మెల్యే సత్యానందరావు**







**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్** కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. తక్షణ వసతులపై పత్యేక దృష్టి పూర్తి స్థాయిలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటా వైద్యుల,సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం ఏరియా ఆసుపత్రి నుండి సి హెచ్ సి గా అర్హత తగ్గించడంపై గత ప్రభుత్వ తీరుపై ఆవేదన ముందుగా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్,ఎక్స్ రే పరికరాలను ప్రారంభించారు. ఆసుపత్రి ఆవరణలో పరిస్థితులను పరిశీలించిన ఆయన తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను, ఇతర వ్యర్థాలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. రోగులు ఉన్న వార్డులలో పరిశుభ్రతను పరిశీలించి అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సహాయం అందటం పైనా,సిబ్బంది సేవలపైనా ఆరా తీశారు. సమీక్షా సమావేశం అనంతరం సత్యానందరావు మాట్లాడుతూ తక్షణ వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని వైద్యుల కొరతను తీర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. పూర్తి స్థాయిలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి కొరత తీర్చడం కోసం తక్షణమే అవసరమైన సామర్థ్యంతో బోరు మరియు మోటారును సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. అవుట్ పేషెంట్ విభాగం వద్ద క్యూ లైన్ ఎక్కువగా ఉంటుందని వారికి కనీస వసతి లేదని దృష్టికి వచ్చిందని అందుకోసం అవుట్ పేషెంట్ విభాగం ఎదురుగా ఓపెన్ షెడ్డును తక్షణమే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఆసుపత్రి ఆవరణలో కాలం చెల్లిన భవనం శిథిలావస్థకు చేరడంతో దానికి కూల్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొన్ని గదులకు కిటికీ తలుపులు లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను కూడా తీరుస్తామని ప్రస్తావించారు. విశ్రాంతి భవనం నిరుపయోగంగా ఉంచొద్దని ఉపయోగపడే రీతిలో భవనం వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు సూచించారు. ఏరియా ఆసుపత్రి నుండి సి హెచ్ సి గా అర్హత తగ్గించడంపై గత ప్రభుత్వ తీరుపై ఆవేదన తన హయాంలో 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశానని మరలా 50 పడకల ఆసుపత్రి నుండి ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వ తీరుతో ఏరియా ఆసుపత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అర్హత తగ్గించడం జగన్, అప్పటి ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అని అన్నారు. మరలా ఏరియా ఆసుపత్రిగా మార్చడానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సత్యానందరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చదువు మన
# తలరాతను మారుస్తుంది

**సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మానవ హక్కుల దినోత్సవం**

**విద్యార్థులను సత్కరించిన డా.ఖండవల్లి లక్ష్మి**






**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ న్యూస్:** చదువు ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవాలని హూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ,డి ఎల్ ఎస్ మాజీ సభ్యులు, లీగల్ సెల్ సభ్యులు తొర్లపాటి శీతల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా బొమ్మూరులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఖండవల్లి లక్ష్మీ మాట్లాడుతూ సెల్ఫోన్ కు అలవాటు పడకుండా బాలికలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. గురుకుల పాఠశాల హాస్టల్ నిర్వహణ బాగుందని కొనియాడారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్న వార్డెన్ వాణిని అభినందించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో బాగా చదువుకునే విద్యార్థినిలను సత్కరించారు.'

### మోటార్ సైకిళ్ళ
# దొంగలు అరెస్టు

**వీటి విలువ 11 లక్షల 60 వేల రూపాయల,29 మోటారు సైకిళ్లను స్వాధీనం**


**డి.ఎస్.పి(సెంట్రల్ జోన్)కే.రమేష్ బాబు వెల్లడి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం,చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలలో మోటార్ సైకిల్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నరసింహకిషోర్ పర్యవేక్షణలో దొంగతనాలు జరగకుండా నియంత్రించేందుకు గాను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి,ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, వారికి ఎప్పటి కప్పుడు పలు సూచనలు చేస్తున్నారు. దీనిలో భాగంగా డి.ఎస్.పి ( సెంట్రల్ జోన్)కే రమేష్ బాబు అద్వర్యంలో, ఇన్స్పెక్టర్( త్రీ టౌన్) వి అప్పారావు,సబ్ ఇన్స్పెక్టర్ వి. అప్పలరాజు,హెడ్ కానిస్టేబుల్స్ టి.లోవకుమార్,యం. వెంకటేశ్వరరావు,కానిస్టేబుల్స్ విజయ్,పవన్, కె. శ్రీనివాసరావు అనువారు డిసెంబర్ 11వతేది బుధవారం ఉదయం రాజమహేంద్రవరం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాతేరు గామన్ బ్రిడ్జి వద్ద వెహికల్ చేకింగ్ నిర్వహించుచుండగా,సుమారు 16 సం.లు.,నుండి 19 సం.లు., మధ్య వయస్సు కలిగిన 4 గురు వ్యక్తులు రెండు మోటార్ సైకిళ్లపై కాతేరు గ్రామం వైపు నుండి గామన్ బ్రిడ్జ్ వైపు వస్తూ పోలీస్ వారిని చూసి మోటార్ సైకిల్స్ వెనుకకు తిప్పి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకొని మధ్యవర్తుల సమక్షంలో విచారించగా వారి వివరములు 1.కుప్పంతేజ,రాజమహేంద్ర వరం.2.ముగ్గురు సీఐసిఎల్ లు (చట్టంతో సంఘర్షణ పడిన బాలురు),3.శ్రీరామ్ కొంతమూరు (పరారిలో ఉన్న ముద్దాయి),పైన తెలిపిన ఐదుగురు స్నేహితులు వీరు జల్సాలకు అలవాటు పడి, జల్సాలు చేయడానికి డబ్బులు లేక ఇళ్ళ ముందు మరియు ఇతర చోట్ల పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను మారు తాళంతో తీసి వాటిని ఎవరికీ తెలియని చోట పార్క్ చేసి వాటిని ఒక్కొక్కటిగా అమ్మి, వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. మొత్తం ఈఐదుగురు ముద్దాయి లు కలసి 29 మోటార్ సైకిళ్ళ ను దొంగాలించినారు. వాటి మొత్తం విలువ సుమారు రు.11,60,000/- (అక్షరాల పదకొండు లక్షల అరవై వేల రూపాయిలు) ఈ చోరి చేసిన మోటార్ సైకిళ్ళ ను కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామానికి చెందిన వాడబోయిన రమేష్, మరికొంత మంది రామాలయం సెంటర్, దోసకాయలపల్లి గ్రామం అనువారికి అమ్మినారు మరియు దేవేనరాజు అను వ్యక్తి మోటార్ సైకిళ్ళను కొన్ని రాజమహేంద్రవరంలో క్వారీ గోతుల వద్ద ఎవరికీ కనిపించ కుండా దాచి పెట్టినాడు. ఆ నలుగురు వద్ద నుండి 29 మోటార్ సైకిళ్ళ ను సీజ్ చేసి వారి ని అదుపులోకి తీసుకొని బుధవారం 11తేదిన సిఐసిఎల్ అయిన ముగ్గురిని జువైనల్ కోర్టులో,మిగతా ముద్దాయిని రిమాండ్ కు పంపిచడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ...యువత చెడు మార్గాలలోకి వెళ్ళకుండా పిల్లల యొక్క తల్లిదండ్రులు,పెద్దలు చూడాలని అంతే కాకుండా వారు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ కేసులో ముద్దాయిలను పట్టుకొని, మోటార్ సైకిళ్లను రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు ప్రకటించినారు.

# అడవి పందుల కోసం కరెంట్ వైర్లు అమర్చిన వారిపై బైండోవర్ కేసు నమోదు



**ఎస్సై ఎస్.లక్ష్మి కాంతం**

**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వాకపల్లి గ్రామంలో వ్యవసాయ భూముల్లో అడవి పందులు మరియు ఇతర జంతువుల వేటాడడం కొరకు కరెంట్ వైర్స్ పెడుతున్నారనే సమాచారంతో ప్రత్తిపాడు ఎస్సై ఎస్.లక్ష్మికాంతం విచారణ చేపట్టారు. పోతులూరు గ్రామానికి చెందిన మడికి సూరిబాబు,లంపకలోవ గ్రామానికి చెందిన చిన్నిం జయబాబు కలిపి వాకపల్లి గ్రామంలో అడవి పందుల కోసం వ్యవసాయ భూముల్లో కరెంట్ వైర్లు పెడుతున్నారని విచారణలో తేలగా వాళ్ళిద్దరిపై కేసు నమోదు చేసి వారిని ప్రత్తిపాడు మండల తహసీల్దార్ కి రెండు లక్షల రూపాయలకి బైండోవర్ చెయ్యడం జరిగిందని ఎస్సై ఎస్.లక్ష్మికాంతం తెలిపారు. అడవి పందులతో పాటు ఏ ఇతర జంతువులని వేటాడడం కొరకు గ్రామాల్లో కానీ,వ్యవసాయ భూముల్లో కానీ కరెంట్ వైర్లు పెట్టడానికి ప్రయత్నించిన,పెట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు. మీ గ్రామాల్లో ఇటువంటివి జరుగుతున్నాయని తెలిస్తే మీ దృష్టికి వచ్చిన వెంటనే తెలియపర్చాలని ఎస్సై ఎస్. లక్ష్మికాంతం అన్నారు.

# సాగునీటి సంఘం ఎన్నికలు సజావుగా సాగాలి

**సాగునీటి సంఘం ఎన్నికలకు కుటమి నాయకులు రైతులను సమాయత్తపరిచి డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి : ఎమ్మెల్యే బుచ్చిబాబు**

**ముమ్మిడివరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ముమ్మిడివరం మండల అధ్యక్షులు అర్థాన్ని శ్రీనివాసరావు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు పాల్గొని మాట్లాడుతూ ది 24/11/2024 న జరగబోయే సాగునీటి సంఘం ఎన్నికలకు కూటమి నాయకులు రైతులను సమయత్త పరచి డైరెక్టర్ల ను ఏకగ్రీవం గా ప్రతిపాదించి కూటమి నాయకులు ప్రతిపాదించిన రైతులు డైరెక్టర్లుగా ఎన్నికయ్యేలా ఐకమత్యంగా



పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి, మాజీ మార్కెటింగ్ చైర్మన్ గోలకోటి దొరబాబు,, దాట్ల పృథ్వీరాజ్, దొమ్మేటి రమణ కుమార్, దూడల స్వామి, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి,యాల్ల ఉదయ్, తాడి జానకిరామ్, అడబాల సతీష్ కుమార్, మిమ్మితి చిరంజీవి, కురసాల శివ, గోదాసి గణేష్, మండి కమల, పెదపూడి రుక్మిణి, కాశీ లాజర్, బూరుగు కళ్యాణ్, పాయసం చిన్ని, చింతలపూడి బాబురావు, చిక్కాల పనసయ్య,గోరంట్ల శ్రీను రాజు, గొల్ల కోటి సురేష్ ,నడింపల్లి శ్రీను రాజు, కుంచె శ్రీను, జనసేన నాయకురాలు బద్రి రమ, రెడ్డి సుబ్బారావు, గుద్దటి వీరస్వామి నాయుడు, రాంబాబు, బడుగు సందీప్ సాయి, బొక్క సత్తిబాబు, కటికదళ నాని, తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



## ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో
# గ్యాస్ సిలిండర్ల దొంగ

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో బుధవారం రజక పేటలో వంట గ్యాస్ సిలిండర్ బండలు దర్జాగా దొంగలించుకు పోయాడు. 12, 1.గంటల ప్రాంతంలో ఎవరు లేని సమయంలో బయట వంట గదిలో నుండి గ్యాస్ బండను బయటకు లాగి, తెలుపు స్కూటీ తీసుకు వచ్చి, దర్జాగా దొంగలించుకుపోతున్నాడు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఎవరికైనా అమ్మినట్టు తెలిస్తే ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తిని పట్టుకుని పోలీసులకు తెలియపరచండి. ర్యాలి గ్రామంలో సుమారు 8 గ్యాస్ సిలిండర్లు దొంగలించుకుని పోయాడు.



# ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలం ఆమోదం

**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని మోదుకూరు, గుమ్మిలేరు పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు పెంటపాటి శ్యామల, గుణ్ణం రాంబాబు ల అధ్యక్షతన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలం ఆమోదం కోసం గ్రామ సభలు కార్యదర్శి కె.సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించి తీర్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సాయి ప్రసాద్ మాట్లాడుతూ గుమ్మిలేరు గ్రామస్తులకు నీటి సరఫరా కొరకు వాటర్ ట్యాంకు మంజూరైనట్లు తెలిపారు. అయితే ఈ వాటర్ ట్యాంకు నిర్మాణానికి అనువైన స్థలం మోదుకూరు పంచాయతీ పరిధిలో ఉన్నందున రెండు గ్రామ సభలను తీర్మానాలు చేసి స్థలం నిర్ణయించినట్లు తెలిపారు.



## భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి ఆధ్వర్యంలో
# ఎమ్మార్వోకి వినతిపత్రం




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అవినీతి విద్యుత్ ఓపందాలు చేసుకున్న అదాని కంపెనీలపై జాయింట్ పార్ల మెంటరీ కమిటీతో దర్యాప్తు చేయించాలని, మణిపూర్ లో మైనార్టీ క్రైస్తవులపై జరుగుతున్న దాడులు ఆపాలని కేంద్ర ప్రభుత్వంపై డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి ఇచ్చిన పిలుపుమేరకు రామచంద్రపురం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతి పత్రం అందుబాటులో ఉన్న డి టి ఇవ్వడమైనది. అందులో ప్రధాన సమస్యలు అయిన ప్రజలపై 25 సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలు విద్యుత్ బారాలు మోపడానికి కారణమైన అవినీతి విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేసి,జాయింట్ పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు చేయించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఫాసిస్టు దాడులను ఆపే లాగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఫాసిస్టు నేతలపై భారత ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉదాహరణకు మణిపూర్‌లో క్రైస్తవుల పైన, బంగ్లాదేశ్ లో హిందువుల పైన దాడులు ఆపాలి. అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలి,ఇంతవరకు ఎన్నడూ లేని విధంగా పెరిగిపోతున్న నిరుద్యోగం తగ్గించాలన్నారు. దేశంలో తగ్గిపోతున్న జిడిపి పెంచేలా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి పెద్దిరెడ్డి రాము, కార్య వర్గ సభ్యులు ఎం ప్రమానందం, వి.కృష్ణమూర్తి, సి.అనిల్, బి సత్యనారాయణ, కె.చంద్రరావు, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.


# అన్ని రంగాలలో సమ్మిళిత వృద్ధిరేటు సాధనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమ రంగాలలో జిల్లాలను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి పథకం కార్యాచరణ ప్రణాళికలను విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం అమరావతిలో రెండు రోజులు పాటు జిల్లా కలెక్టర్లతో నిర్వహిస్తున్న సమావేశ వీడియో కాన్ఫరెన్స్ ను స్థానికంగా జిల్లా అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 సాధనకై అన్ని రంగాలలో సమ్మిళిత వృద్ధిరేటు సాధన పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సుల లో ప్రజల భూ హక్కులు కాపాడి భూవివాదాలకు ముగింపు పలకాలని సూచించారు. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండే విధంగా వివిధ పథకాలు వర్తింపచేస్తూ పాటుపడాలన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. స్థూల ఉత్పత్తి మెరుగుదలకు సమాంతరంగా జన జీవితాలలో వెలుగులు నిండాలంటే ఉపాధి సహిత అభివృద్ధి విధానాలు అనుసరించాలన్నారు. కొత్త ఆవిష్కరణలు ఆలోచనల దిశగా జిల్లాలను ప్రగతి పథంలో నడిపించాలన్నారు. రాబోయే రోజులలో 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఐదు సంవత్సరాలకు కార్యాచరణ ప్రణాళికలు అమలు చేసి సత్ఫలితాలు సాధించాలన్నారు. అభివృద్ధి అవకాశాలు కల్పనతో సంపదను సృష్టించి అలా వచ్చిన సంపాదనను పేద వర్గాలకు పంచి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాల ద్వారా ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. వృద్ధులు, వికలాంగుల ఆర్థిక, సామాజిక భద్రత కోసం పెంచిన పింఛన్ల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలవాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సృజనాత్మకతను వెలికి తీస్తూ నూతన ఆవిష్కరణలతో అభివృద్ధికి పట్టం కట్టే రీతిలో పునాదులు వేయాలన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మంత్రులు జిల్లా కలెక్టర్లు కలిసికట్టుగా పనిచేస్తూ సుస్థిరాభివృద్ధినీ సాధించాలన్నారు. నైపుణ్యాలు మెరుగుపరుస్తూ ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకునేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి తోపాటుగా డిజిటల్ పరిపాలన వంటి సాంకేతికతను వినియోగించి సుపరిపాలన దిశగా ముందుకు సాగాలన్నారు. సమర్ధవంతమైన ఆర్థిక విధానాలు అవలంబించి భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేయాలన్నారు. జీవవైవిద్యాన్ని పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ ప్రజల సురక్షిత నాణ్యమైన జీవనం కోసం కృషి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర ఏ2047 సాధనకై సమ్మిళిత అభివృద్ధికై విజన్ డాక్యుమెంట్లను ఈ నెల 13న ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్లు తమ యొక్క పనితీరును మెరుగుపరుచుకోవాలని ఎక్కడా తప్పులు జరగకుండా చూచే బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు తమ యొక్క జిల్లా పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజానీకానికి మెరుగైన సుపరిపాలనను అందించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి డ్రగ్స్ సరఫరా వినియోగంపై ఉక్కుపాదం మోపాలన్నారు. అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని ఆయన స్పష్టం చేశారు. అర్జీలలో 60 శాతం భూ సంబంధిత సమస్యలే ఉన్నాయని వీటిని తూతూ మంత్రంగా కాకుండా ప్రత్యేక దృష్టి సారించి మానవతా కోణంలో అత్యంత నాణ్యతతో పరిష్కరించి భూహక్కులను సంరక్షించాలన్నారు. నాన్ ఫైనాన్షియల్ సమస్యలు నూటికి నూరు శాతం పరిష్కరించాలని ఆదేశించారు. అత్యంత పారదర్శకంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతో%శీ%దని ధాన్యం సొమ్ములు 48 గంటల లోపల రైతు బ్యాంకు ఖాతాకు జమవుతున్నాయన్నారు. మెగా డిఎస్సీ అత్యంత పటిష్టంగా పారదర్శకంగా అమలు పరచాలని సూచించారు. ఏకకాలంలో గ్రామసభలు నిర్వహించి ఆ యొక్క పనులు పల్లె పండగ పేరుతో ప్రారంభించిన గుంతలు పూడ్చే నిర్మాణ పనులు సంక్రాంతి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. పేదల సేవలో నిమగ్నమై ఉపాధి అవకాశాలు కల్పన తోపాటు స్వయం ఉపాధిని ఎక్కువగా ప్రోత్సహించి ఆయా వర్గాల జీవనోపాదులను మెరుగుపరచాలన్నారు. నాలెడ్జ్ మేనేజ్మెంట్, వాటర్ మేనేజ్మెంట్, వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ వాయు కాలుష్య నియంత్రణపై దృష్టి సారించి సోలార్, విద్యుత్, ఎలక్ట్రానిక్ వెహికల్స్ వాడకాన్ని మరింతగా ప్రోత్సహించాలన్నారు. ప్రజా సేవకులుగా మాత్రమే ప్రతి ఒక్కరూ పనిచేస్తూ, చేసే ప్రతి పని ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. గతంలో 15, 20 అసెంబ్లీ నియోజకవర్గాలు జిల్లా పరిధిలో ఉండేవని జిల్లాల విభజనతో ఏడు నియోజకవర్గాలకు ఒక జిల్లా ఏర్పడిందని తదనునుగుణంగా జిల్లా పరిధి తగ్గిందని సాంకేతికతతో మరింత సులభతరంగా విధులు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లకు ఆస్కారం ఏర్పడిందన్నారు. సుపరిపాలన ద్వారా ప్రజానీకానికి అన్ని విధాలుగా మేలు చేకూరుస్తూ సుస్థిరాభివృద్ధి, ప్రగతి దిశగా సేవలందించి ప్రజల ఆదరాభిమానాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఐసిడిఎస్ పథక సంచాలకులు ఎం.ఝాన్సీరాణి, డిఎల్ డి వో, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్‌బాబు
# దాడిని ఖండించిన అంబాజీపేట జర్నలిస్టులు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** సినీ నటుడు మోహన్‌బాబు ఇంట్లో ఏర్పడ్డ వివాదాలకు సంబంధించి కవరేజ్‌కి వెళ్ళిన మీడియా మిత్రులపై మోహన్‌బాబు దాడి హేయమైన చర్యగా ఈ అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు అభివర్ణించారు. అంబాజీపేట పాత్రికేయ సోదరులంతా కలిసికట్టుగా వెళ్లి పురవీధులలో ప్రదర్శన నిర్మించారు. సమాజం కోసం సమాజ శ్రేయస్సు కోసం బాధ్యతగా పనిచేస్తున్న మీడియాపై నటుడు మోహన్ బాబు దుర్భాషలాడుతూ... మైకు లాక్కుని వీడియో జర్నలిస్టుపై దాడి చేయడం దారుణం అన్నారు. ది అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పళ్ళ సూర్య ప్రకాశరావు, మాజీ అధ్యక్షులు మద్దింశెట్టి శ్రీనివాస్, మట్టపర్తి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులు అంబాజీపేట చౌరస్తా నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు అనంతరం ఎస్సై కే.చిరంజీవికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఇక్కడ నుండి తిరిగి ప్రదర్శనగా బయలుదేరి తాసిల్దార్ జె. వెంకటేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ది జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు సీ ఎన్ మూర్తి, మాలే వెంకట దుర్గాప్రసాద్, కోన సత్తిబాబు, గుత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# కడియాల కుటుంబాన్ని పరామర్శించిన సిద్దు

కడియాల సత్యనారాయణ చౌదరి కుటుంబాన్ని పరామర్శించిన పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు బి.సిద్దు రాష్ట్ర సహాయ కార్యదర్శి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం టీడీపీ టౌన్ అధ్యక్షులు కడియాల రాఘవన్ తండ్రి కడియాల సత్యనారాయణ చౌదరి రామచంద్రపురం విఎస్ఎం కాలేజీలో మాజీ అధ్యాపకులుగా పని చేశారని, ఆయన వేలాది మందికి విద్యాబుద్ధులు నేర్పాతూ, ఎంతో మంది ఆయన స్ఫూర్తితో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. లెక్చలర్ అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారని అన్నారని తెలిసిన వెంటనే చాలా బాధకు గురై ఆయన కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రీ సర్వేలో
# భూ సమస్యలను పరిష్కరిస్తాం

## ఆర్డిఓ అఖిల



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పామర్రు గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఆర్డీవో అఖిల హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారి మరియు నియోజకవర్గ స్థాయి స్పెషల్ ఆఫీసర్ గా ఆమె మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. భూ అక్రమంలో జాయింట్ ఆర్పిఎం సబ్ డివిజన్లు టైటిల్ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను గ్రామ సభల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలో బుధవారం నిర్వహించిన గ్రామ సభల్లో రామచంద్రపురం మండలంలో 14,కే. గంగవరం మండలంలో 26, కపిలేశ్వరపురం మండలంలో 7, రాయవరం మండలంలో 14 మొత్తం 61 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ ఏ.వి.రంగారావు, తహశీల్దారు బండి. ముత్యంజయరావు, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


## దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న
# ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

## బి.కె.ఎస్.ఎస్.వి.రామన్




**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహించాలని,వీరిపట్ల మనం చూపించే ప్రేమ, అభిమానం వారికి ఎంతో మానసిక ధైర్యాన్ని ఇస్తుందని మండల అబివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి. రామన్ అన్నారు. మండల విద్యాశాఖాధికారులు వరప్రసాద్, పాచ్చ సాహెబ్ ఆద్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భవిత సెంటర్‌లో సిబ్బంది ఈ పిల్లల పట్ల చూపిస్తున్న శ్రద్ద ఎనలేనిదని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడం అన్నిటికన్నా ఎంతో ఉత్తమ సేవ అన్నారు. మాములుగా బాగున్న పిల్లలకు సేవ చేయడం వేరని, ఇలాంటి దివ్యాంగ పిల్లలకు సేవ చాలా కష్టతరమైనదన్నారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపరాదని, ప్రోత్సాహిస్తే వారు కూడా అన్ని రంగాల్లో రానిస్తారని మండల నాయకులు ముదునూరి వెంకటరాజు అన్నారు. జిల్లా ఏ ఎల్.ఎస్. కో ఆర్డినేటర్ డి.రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ను గుర్తించి ప్రోత్సాహించాలని, తల్లిదండ్రులు ఈ విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని, శ్రద్ధగా చదివించేందుకు ప్రయత్నం చేయాలని జిల్లా ఏ.ఎల్.ఎస్. కో ఆర్డినేటర్ రమేస్ అన్నారు. ఆత్రేయపురంలో నాన్ భవిత ఉప కేంద్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లొల్ల లో ఉన్న సెంటర్లో 24 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారని, వీరు కాకుండ 10 మంది హోంబేస్డ్ విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, హెరీమ్ బేస్డ్ స్టడీ అందిస్తున్నామని, ప్రతి మంగళవారం ఫిజియోథెరఫీ నిర్వహిస్తారన్నారు. దాతల సహకారం ఎంతో ధైర్యాన్నిస్తోందన్నారు. దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు దాతలు తమ వితరణ అందించి ప్రొచ్ఛహించారు దాతలు అందరికీ ఐ.ఈ. ఆర్. టీచర్లు అరుణ, జానక అభినందనలు తెలిపారు.

# జగ్గిరెడ్డి స్వలాభం కొరకు మాత్రమే ప్రెస్‌మీట్‌ల హడావిడి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** జగ్గిరెడ్డిది ముగిసిన చరిత్ర. వైసిపి పార్టీ కొత్త నాయకత్వం వెతుక్కోవాల్సిందే అసంబద్ధమైన ఆరోపణలతో గత ఐదేళ్ల అవినీతిని కప్పి పుచ్చుకోవాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆరు నెలలుగా అటు రాష్ట్రం, ఇటు నియోజకవర్గ ప్రగతికి పాటుపడుతున్న తీరుని చూసి ఓర్వలేక లేక మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్నారు. అధికారంలో ఉండగా ఏనాడు పట్టించుకోని రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులను చెంచాలు అనడం జగ్గిరెడ్డి అహంభావాన్ని తెలియజేస్తుంది. పార్టీ ప్రతినిధులుగా ఆయన చేస్తున్న ఆరోపణలును ఖండిస్తున్న వారిని చెంచాలని ఆయన ప్రెస్‌మీట్‌లో మాట్లాడడం వారికే చెల్లింది. ముఖ్యమంత్రి పైన ఎమ్మెల్యే పైన మరి ఆయన పార్టీ తరపున విమర్శలు చేయడం లేదా మాజీ ఎమ్మెల్యే వైఖరిపై వైసిపి పార్టీనే సమాధానం చెప్పాలి. అసెంబ్లీలో కానీ, నియోజకవర్గంలో గానీ ఏనాడు సమస్యలు ప్రస్తావించని జగ్గిరెడ్డి స్వలాభం కొరకు మాత్రమే ప్రెస్‌మీట్‌లు పెట్టి హడావిడి చేస్తుంటారు. ఎదుటి వారిని కించపరచడం, బురద జల్లడం వారికి పరిపాటిగా మారింది.వారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి. యల్లమిల్లి జగన్మోహన్ జిల్లా టీడీపీ కార్యదర్శి తెలియజేశారు.

## సినీ నటుడు మోహన్‌బాబుపై
# చర్యలు తీసుకోవాలి

- కొత్తపేట ప్రెస్ క్లబ్ సభ్యుల డిమాండ్
- న్యూస్ కవరేజ్‌కి వెళ్తే దాడులు చేస్తారా?

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** మంచు కుటుంబంలో గొడవలు తారాస్థాయికి చేరాయి. మోహన్ బాబు,మంచు మనోజ్ ఇద్దరూ ఒకరిపై మరొకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియాపై మోహన్‌బాబు అరాచకం సృష్టించారు. సహనాన్ని కోల్పోయిన మోహన్‌బాబు విచక్షణా రహితంగా మీడియాపై దాడి చేశారు. మైక్ లాగి మరీ మీడియా ప్రతినిధిపై ఆయన దాడి చేశారు. ఈ ఘటనలో సదరు మీడియా ప్రతినిధికి గాయాలు అయ్యాయి. న్యూస్ కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియాపై మోహన్‌బాబు దాడి చేయడాన్ని కొత్తపేట ప్రెస్ సభ్యులు ఖండించారు.

వెంటనే సినీనటుడు మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.



### ముమ్మిడి పుష్పలత కుటుంబ సభ్యులను
## పరామర్శించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే

**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం నడకుదురు గ్రామంలో కాకినాడ రూరల్ జనసేన పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు ముమ్మిడి పుష్పలత గారి కుమారుడు ముమ్మిడి సుధా మోహన్ (వయస్సు 34) ఇటీవల హార్ట్ స్ట్రోక్తో (గుండెపోటు)తో స్వర్గస్తులయ్యారు (మరణించా రు) ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సుధా మోహన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు, ఆయన వెంట, మండల నాయకులు,స్థానిక నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు



### పొలమూరులో
## 'శ్రీనివాసం" ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** అనపర్తి మండలం పొలమూరులో "శ్రీనివాసం" ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రముఖ సింగర్ గజల్ శ్రీనివాస్, అనపర్తి నియోజకవర్గం ఎన్డీయే నాయకులు, అనపర్తి మండల ఎన్డీయే నాయకులు, పొలమూరు గ్రామ ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీడిపిక్కల పరిశ్రమను తెరిపించాలి



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** చిన్నింపేట ఇంటర్ స్నాక్ క్యాషు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ తెరిపించాలని ,కార్మికులకు ఉపాధి కాపాడాలని కోరుతూ కార్మికుల 26వ రోజు పరిశ్రమ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకు ఏఐసిసిటియు రాష్ట్ర కార్యదర్శి కొడుగు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్త పరిశ్రమలు తీసుకొస్తామని, పెట్టుబడులు తీసుకొస్తున్నామని చెప్తున్నారని కానీ ఉన్న పరిశ్రమలను మూసివేసి కొత్త పరిశ్రమలు తీసుకురావడం ఏంటని ప్రశ్నించారు. 409 మంది ఉపాధి పోతుంటే ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం గానీ, ప్రభుత్వ అధికారులు స్పందించలేదని వారు అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు తెలియజేడం జరుగుతుందని అన్నారు. కార్మికులు ఐక్యతతో పోరాడాలని దానికి కార్మిక సంఘాలు తోడుగా ఉంటాయని వారు అన్నారు. ప్రభుత్వం యాజమాన్యం తరుపున, కార్మికుల పక్షాన తేల్చికోవాలని వారన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు సీలం అప్పలరాజు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పన కోటేశ్వరరావు ,పిసిసి సభ్యుడు ధర్నాలకోట శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మోయేటి సూర్య ప్రకాష్‌రావు కార్మికులు ఎ.వీరబాబు, చక్రధర్, గోవిందు, క్రిష్ణ రావు, ధర్మాజీ, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, చంటి,సత్య తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసులకు రంపచోడవరం కేంద్రంగా
# ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలి

**ఆదివాసి సంక్షేమ పరిషత్ (3898/90) డిమాండ్**



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో చింతూరు ఐటిడిఏ ఎదురుగా బుధవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో షెడ్యూల్ ప్రాంతంలో చదువుకున్న ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి రంగాలలో భద్రత కోసం చట్టం చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. రెండో రోజు దీక్షలను మడకం దూలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలలో షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఉన్న ఆదివాసి అభివృద్ధి కొరకు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 46 ప్రకారం వెనుకబడిన ఆదిమ తెగల కోసం ప్రత్యేకమైన విద్య ఉద్యోగ ఆర్థిక అభివృద్ధి కోసం. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1986 కాలంలో షెడ్యూలు తెగలకు 100% రిజర్వేషన్ కల్పించాలని జివో 19 జారీ చేసిందని, తద్వారా రాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి ,పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలలో 50 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించడం జరిగింది అని అన్నారు. ఆదివాసుల భాషా, సాంస్కృతులు, చరిత్ర భిన్నమైనటు వంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూలు ఆదిమ తెగలకు ప్రత్యేకమైన బాషా సంస్కృతి సాంప్రదాయాలు అలవాట్లు ,ఆచారాలు, జీవన శైలి, కళలు కూడా ప్రత్యేకమైనవి. అందుకనే గిరిజనేతర్లు బోధన వలన షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని గమనించిన ప్రభుత్వం దీనిపై అధ్యయం చేసిన 2000లో జీవో నెంబర్ 3 ను తీసుకురావడం జరిగిందని దీనిని గౌరవ సుప్రీమ్ కోర్ట్ రద్దు చేసినందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టిఏసి తీర్మానాన్ని ఆమోదించి, రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి యువతకు ఉద్యోగ భద్రత కోసం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. అలానే అల్లూరి సీతారామ జిల్లా విస్తీర్ణం చాలా పెద్దదిగా ఉండటం వలన ఆదివాసులకు ఎటపాక నుండి పాడేరు వెళ్లడానికి ఆదివాసి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నందున రంపచోడవరం డివిజన్లోని 7 మండలాలు, చింతూరు డివిజన్లోని నాలుగు మండలాలు, పోలవరం అసెంబ్లీ పరిధిలోని ఏజెన్సీ మండలాలను కలుపుతూ రంపచోడవరం కేంద్రంగా ఆదివాసి జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం చిన వీరభద్రం, పులి వీరయ్య, సోడీ రాఘవయ్య, సోడి ప్రసాదు, రవ్వ ప్రసాదు, పైద ముత్తయ్య, సున్నం కన్నయ్య, సవలం కోటి, తదితరులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన రిలే నిరాహార దీక్షలో పి.రమేష్ప్ నరేష్ పి.లక్ష్మణ్, బాయమ్మ, ప్రియాంక, టీ.కోటేష్, టీ.కన్నారావు రవ్వ. ప్రసాద్, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

### స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## మానవ హక్కుల దినోత్సవం




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని యర్రవరం గ్రామంలో విజ్ఞాన్ జ్యోతి కళాశాల నందు మానవ హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని,ప్రతి ఒక్కరూ వారి హక్కులను కాపాడుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యంతో మానవ హక్కుల దినోత్సవం స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ పై అవగాహన,మానవ హక్కుల దినోత్సవ ప్రతిజ్ఞను 100 మంది విద్యార్థులతో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా సమాజంలో అందరికీ అవగాహన కలిగించేలా మానవహారం నిర్వహించి అక్కడ ఉన్నవారితో మానవ హక్కుల కోసం తెలియజేశారు.ఈ సందర్భంగా స్పార్క్ ఫౌండేషన్ ఛైర్మన్ సాయి సందీప్ మాట్లాడుతూ స్పార్క్ ఫౌండేషన్ బృందం రాష్ట్రంలో ఉన్న అన్ని కళాశాలల్లో,యూనివర్సిటీల్లో మానవ హక్కుల పరిరక్షణకు, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచమంతా పాటిస్తుందని,ఐక్యరాజ్యసమితి ఆమోదించిన డిసెంబరు 10న ప్రతి ఏడాది మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పార్క్ కోఆర్డినేటర్ ఆదిత్య,విజ్ఞాన జ్యోతి కాలేజ్ కరస్పాండెంట్ వెంకట రమణ,నాగేశ్వరరావు అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ డిప్యుటేషన్ రద్దు చేయాలని
# యుటిఎఫ్ నిరసన ర్యాలీ




**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ మీదుగా ఐటిడిఏ వరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐటిడిఎ సబ్ కమిటీ కన్వీనర్ ఉర్మా వెంకట నారాయణ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులను సిఆర్టిలను అక్రమంగా సుదూర ప్రాంతాలకు డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లోని ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులను 230 మందిని నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జిల్లా కార్యదర్శులు ఎం కవిత. పండా కృష్ణయ్య, బి.ముత్తయ్య, ఎం సోమరాజు, ఏ.నాగేశ్వరరావు, పి.కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ కార్డుతో మెరుగైన వైద్య సేవలు : కలెక్టర్

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** మెడికవర్ హాస్పిటల్స్ ప్రవేశ పెట్టిన మెడికవర్డ్ ఫ్యామలీ కార్డుతో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. మెడి కవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డును కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు అని అన్నారు. మెడకవర్ హస్పిటల్స్ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ కార్డు వల్ల మెరుగైన వైద్య సేవలు సామాన్యులకు మరింత చేరువ అవుతాయన్నారు. ఆర్థిక స్థోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణ, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దిశగా ఈ ఫ్యామిలీ కార్డు ఒక ముందడుగు అని తెలిపారు. దీని తర్వాత ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ కార్డ్ వెంటనే వాట్సాప్ ద్వారా జారీ చేయబడు తుందన్నారు. అనంతరం ఫిజికల్ నమోదు చేయబడిన చిరునామాకు కార్డులు అందించబడతాయి అని తెలిపారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వివాహ వేడుకకు హాజరైన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** అనపర్తి మండలం అనపర్తి గ్రామానికి చెందిన గొలుగూరి సుబ్బారెడ్డి సీతామహాలక్ష్మి దంపతుల కుమారుడు షణ్ముఖ ఆదిత్యరెడ్డి మరియు రాజమండ్రి వాస్తవ్యులు సూరంపూడి లక్ష్మీ వరప్రసాదరావు(అడ్వకేట్) శ్రీమతి సుధారాణి దంపతుల కుమార్తె దుర్గ సాయి లక్ష్మీ నిహారిక వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు

## మాలల మహాగర్జన విజయవంతం చేయాలి


**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** మాలలంతా ఐక్యంగా వెళ్లి ఈనెల 15న గుంటూరులో జరగనున్న మాలల మహాగర్జన విజయవంతం చేయడానికి కృషి చేయాలని మండల దళిత యునైట్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి దున్న సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. మాలల మహా గర్జన చలో గుంటూరు కరపత్రాన్ని తాళ్ళరేవు అంబెడ్కర్ భవన్ వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాగర్జన విజయవంతానికి కృషి చేస్తామని ఎలిపే నాగేశ్వరరావు,పొలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు మాజీ సర్పంచ్ దడాల బుజ్జిబాబు, దడాల జగదీశ్వరరావు, కాశి లక్ష్మణస్వామి, జక్కల ప్రసాద్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు దున్న మురళి, రేవు నాగేశ్వరరావు, దాసరి వేణుగోపాల్, గోడి భాస్కరరావు, దుప్పి అదృష్ట దీపుడు తదితరులు పాల్గొన్నారు.

### కూటమి నాయకుల
## సమస్యలను పట్టించుకోని అధికారులు



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, పొట్లవాయిగూడెం గ్రామ ప్రజల సమస్యను పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారులు అని గ్రామస్తులు ఆవేదన తెలియచేసారు. కరకగూడెం గ్రామపంచాయతీ పొట్లవాయిగూడెం గ్రామంలో భారీ చింత చెట్టు రోడ్డుకు ఒకవైపుగా ఒరిగిపోయి కరెంట్ తీగలు ఆనుకొని వైర్లు కూడా కిందకు జారి ఉన్నాయి. గత నెల రోజులుగా సంబంధిత గ్రామ పంచాయతీ సెక్రటరీకి చెప్పిన చెట్టును తొలగించడం లేదు చెట్టు కిందపడి దీని వలన గ్రామంలో ఏదైనా ప్రమాదం.జరుగుతుందని గ్రామస్తులు భయపడుతున్నారు. విద్యుత్ శాఖ వారికి, ఎండిఓకి కూడా ఇట్టి విషయాన్ని తెలియ పరచడం జరిగింది. కానీ ఇంతవరకు ఎవరు కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. ప్రజల సమస్యను పట్టించుకోకపోతే మీపై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుంది అని గ్రామస్తులు కరక పవన్ బిజెపి, కుర్సం. మహేష్ మోసం పవన్ శేఖర్, లక్ష్మీనారాయణ, భద్రయ్య,రామారావు తెలియ చేశారు.

## పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** అనపర్తి మండలం అనపర్తి గ్రామం సిఐటియుఏపీ ఫెడరేషన్ పార్టీ కంపెనీ వర్కర్స్ యూనియన్ నాయకుడు వాసంశెట్టి సూర్యనారాయణ ఈ రోజున ఐ టి సి (ఐ ఎల్ టి డి) అనపర్తిలో పని చేసి పదవి విరమణ సందర్భంగా ఈరోజున అనపర్తి మాజీశాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులచే సూర్యనారాయణ మల్లీశ్వరి దంపతులుకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణరెడ్డి, మస్తానమ్మ దంపతులు, డయాబెటిస్ వైద్యులు రామగుర్రెడ్డి, సిడిఆర్ హాస్పిటల్ వైద్యులు కర్రి సునీల్ కుమార్ రెడ్డి మరియు వారి బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తోటి ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో క్యాంప్ ఆఫీస్‌లో సమావేశమైన మాజీ సీఎం

**జనవరి నుంచి జిల్లాల పర్యటన**

**తాడేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైయస్సార్‌సీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో శ్రీ వైయస్ జగన్ ఏమన్నారంటే ఎన్నికలు అయిపోయి ఆరు నెలలు దాటింది. ఈ పరిస్థితుల్లో పార్టీని మనం మళ్లీ సమాయత్తం చేసే దిశగా అడుగులు వేస్తూ ఇవాళ కలుస్తున్నాం. ఆరు నెలల్లో ఇంత వ్యతిరేకత ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం మీద లేదు. ఆరు నెలల్లోనే ఈ ప్రభుత్వం మీద విపరీతమైన స్థాయిలో వ్యతిరేకత ఉంది. కేవలం చంద్రబాబు నాయుడు పాలనలో మాత్రమే ఇలాంటి పరిస్థితి చూస్తున్నాం. 2019–24 మధ్య మనం పాలన చేశాం. మన పాలనలో రాష్ట్రంలో ఎప్పుడూ జరగని విధంగా, ఎప్పుడూ చూడని విధంగా, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మన ప్రభుత్వం రానంత వరకు మేనిఫెస్టో ప్రాధాన్యత ఏమిటన్నది తెలియదు. అలా అంతకు ముందు పాలకులు వ్యవహరించారు. ప్రతి ఎన్నికల్లో రాజకీయ నాయకులు ప్రజలకు మేనిఫెస్టో చూపిస్తారు. అందులో హామీలన్నీ ఊదరగొడతారు. దానిపై ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తారు. ఎన్నికలై పోగానే మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన పాలనను మన కంటే ముందు చూశాం. తొలిసారిగా ఆ చరిత్రను మార్చిన పాలన



వైయస్సార్సీపీ హయాంలోనే జరిగింది. మొట్టమొదటిసారిగా మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావిస్తూ.. ఎన్నికలప్పుడు చెప్పిన ప్రతి మాటను తూచ తప్పకుండా బడ్జెట్‌తో పాటు సంక్షేమ క్యాలెండర్ కూడా ప్రకటించి, ఏ నెలలో, ఏ పథకం అమలు చేయబోతున్నామో చెప్పాం. ఆ నెల వచ్చేసరికి బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసిన పాలన మన ప్రభుత్వ హయాంలోనే జరిగింది. అంత గొప్పగా ప్రజలకు మంచి చేశాం. మనం రానంత వరకు ప్రజలకు ప్రభుత్వ పథకాలు లంచాలు లేకుండా ఇవ్వడం సాధ్యమేనా? వివక్ష లేకుండా పథకాలు ఇవ్వడం సాధ్యమేనా? అన్న పరిస్థితి నుంచి ఔను, ఇవన్నీ సాధ్యమే. కచ్చితంగా చేయగలం.. అని రాష్ట్రానికి, దేశానికే కాకుండా, ప్రపంచానికి కూడా చూపింది వైయస్సార్సీపీ పాలన మాత్రమే. ఎప్పుడూ చూడని విధంగా స్కూళ్లు మారాయి. పేదవాడు పేదరికం నుంచి బయటకు వచ్చి సమాజంతో పోటీ పడేలా చదువులు కేవలం వైయస్సార్సీపీ హయాంలోనే అందాయి. బడులలో ఎప్పుడూ చూడని మార్పులు తెచ్చాం.





## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**ద్రాక్షారామ, విశ్వం వాయిస్ న్యూస్:** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జోనల్ 2 మలేరియా అధికారి డాక్టర్ ఆషా తెలిపారు. మంగళవారం ద్రాక్షారామ పీహెచ్‌సీని ఆమె తనిఖీ చేశారు. పీహెచ్‌సీ లేబొరేటరీలో జరుగుతున్న పరీక్షల వివరాలు, అవి జరుగుతున్న తీరు పరిశీలించారు. రోగులకు అందు తున్న వైద్య సేవలపై పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ప్రశాంతి తెలిపారు. కార్యక్రమంలో జోన్ 2 ఎంపీహెచ్ ఈవో డాక్టర్ రవిశేఖర్, ఎంటమాలజీ బృందం, సబ్ యూనిట్ అధికారి ఎన్.వి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



## ఫొటోలు తీస్తున్నాడన్న కోపంతో స్తంభానికి కట్టి కొట్టారు

**ఉప్పలగుప్తం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆక్వా చెరువుల వద్ద ఫొటోలు తీస్తున్నాడన్న కోపంతో కొందరు ఒక యువకుడిని స్తంభానికి కట్టి కొట్టారు. ప్రస్తుతం బా ధితుడు అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లిలో కొంతకాలంగా ఆక్వా సాగుకు వ్యతిరేకంగా కొందరు యువకులు ఆందోళన చేస్తున్నారు. హైకోర్టును ఆశ్రయించి రొయ్యల చెరువులను మూసివేయించారు. తాజాగా సోమవారం సాయంత్రం రొయ్యల సాగు తిరిగి ప్రారంభిస్తున్నారని తెలుసుకున్న గ్రామానికి చెందిన చిక్కం వీరదుర్గాప్రసాద్ ఆ ప్రాంతానికి వెళ్లి ఫొటోలు తీసేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆగ్రహించిన రైతులు అతడిని స్తంభానికి కట్టి కొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చిక్కం గాంధి, గనిశెట్టి శ్రీనివాసరావు, గనిశెట్టి సత్యనారాయణ, వెంకట్రాజుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చలమల రాజేష్ తెలిపారు.



### రాజమహేంద్రవరం, న్యూఢిల్లీకి

## నేరుగా విమానసర్వీసులు

**-రాజమహేంద్రవరం విమానాశ్రయానికి ప్రముఖుల తాకిడి**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి విమానాశ్రయం నుండి ఢిల్లీకి నేరుగా ఇండిగో ఎయిర్ బస్ సర్వీసులు మొదలవుతున్నాయని, కేంద్ర రాష్ట్రమంత్రులు ఆధ్వర్యంలో తొలి సర్వీస్ ను గురువారం ఉదయం ఢిల్లీ నుండి రాజమహేంద్రవరానికి రానున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్నరాముడు తెలిపారు. కేంద్ర పౌరవిమానయానశాఖ మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాజమ హేంద్రవరం విమానాశ్రయానికి చేరుకుం టారన్నారు. తొలి సర్వీస్ గురువారం ఉదయం 06:30 నిమిషాలకు న్యూఢిల్లీ నుండి బయ లుదేరి ఉదయం 8:45 నిమిషాలకు రాజమండ్రి విమానాశ్రయానికి చేరుతుందని ఏపిడి ఎస్. జ్ఞానేశ్వరరావు తెలిపారు. న్యూఢిల్లీకి నేరుగా విమాన సర్వీస్ ఉదయం 9 గంటలకి బయలుదేరి వెళ్లనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ డిసెంబర్ 13 నుంచి న్యూఢిల్లీకి రాజమండ్రి నుంచి నేరుగా" 6 ఈ 364 " ఇండిగో విమాన సర్వీస్ న్యూఢిల్లీ నుంచి ఉదయం 7.30 నిమిషాలకు బయలుదేరి రాజమండ్రీ ఉదయం 9.45 నిమిషాలకు చేరు కుంటుందన్నారు. అనంతరం ఉదయం 10.30కు రాజమండ్రి నుంచి బయలుదేరి న్యూఢిల్లీకి మ.1.00 గంటకి చేరు కుంటుం దన్నారు. గురువారం ఉదయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ళ ఉదయ్ కుమార్, రాజమ హేంద్రవరం అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, రాజమ హేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చియ్యచౌదరి, రాజా నగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తది తరులు పాల్గొనున్నట్లు రాజానగరం నియోజ కవర్గం బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి తెలిపారు.

## వైభవోపేతంగా శ్రీదేవి గౌరీశంకర్ల రథోత్సవం

**- గౌరీ శంకర్లకు ప్రముఖుల ప్రత్యేక పూజలు**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీరంగపట్నం చెరువుగట్టు రామాలయం వద్ద యున్న శ్రీదేవి గౌరీశంకల రథోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. బుధవారం శ్రీదేవి గౌరీశంకర్ల రథోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరంగపట్నం ఆడపడుచుక భావించే గౌరీదేవికి మహిళలు పెద్దఎత్తున పసుపు కుంకుమలు, సారే చీరలు అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ శంకర్ల రథోత్సవం సందర్భంగా మేళ తాళాలు, శక్తి వేషాలు, తీన్మార్ డబ్బులు, గరగ నృత్యాలతో అశేష భక్తుల శివనామ మస్మరణలతో గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజమ హేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, రాజానగరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు, తదితర ప్రముఖులు గౌరీ శంకర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖులకు ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డేటి వీరబాబు, ఉపాధ్యక్షులు రాపేటి కోదండరాం తదితరులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి సాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో శోభాయమానంగా విద్యుత్ దీపాల అలంకరణ, నాలుగు వేదికల్లపై పోటాపోటీగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి గౌరీ శంకర్ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### వైభవంగా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర

## శాంతి కళ్యాణోత్సవం

**- నున్న తిరుమలరావు భక్తులకు అన్నవితరణ**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి మహోత్సవంలో భాగంగా బుధవారం ఉదయం శాంతి కల్యాణోత్సవాన్ని అశేష భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. బుధవారం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మండపంలో 220 మంది దంపతులు వేద పండితులు బ్రహ్మశ్రీ బాదంపూడి బాపిరాజు శర్మ ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా వేద పండితుల మంత్రోచ్ఛారణలతో " శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి శాంతి కళ్యాణం" అశేష భక్తుల శివనామస్మరణముతో కనుల పండుగ నిర్వహించగా అశేష భక్తులు శాంతి కళ్యాణాన్ని కనులారా తిలకించి, భక్తి పార్వశంతో పులకించారు.

అనంతరం శాంతి కళ్యాణోత్సవంలో పాల్గొన్న యావన్మంది భక్తులకు తిరుమల విద్యసంస్థల అధినేత నున్న తిరుమల దంపతుల ఆధ్వర్యంలో అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జనవరి 1 వ తేదీ తరువాత

## లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగము చేసి రిటైర్ అయిన ఫించనుదార్లు, కుటుంబ ఫించనుదార్లు ప్రతి సంవత్సరం సమర్పించవలసిన తమ లైఫ్ సర్టిఫికేట్ (వార్షిక ధృవీకరణ ప్రమాణపత్రం ) ను జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 లోపు మాత్రమే విధిగా సమర్పించ వలెనని తూ.గో.జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైఫ్ సర్టిఫికేట్ ను జీవన్ ప్రమాణం ద్వారా ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించే వెసులుబాటు అందుబాటు లో ఉందని, ఆధార్ సంఖ్య ఆధారంగా బయో మెట్రిక్ గుర్తింపు రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఓ టీ పి తో కూడి లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలల్సి ఉంటుందన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి ట్రెజరీ కి వెళ్ళవలసిన అవసరం లేదన్నారు.

2025 కి సంబంధించి లైఫ్ సర్టిఫికేట్ జనవరి 1 2025 తదుపరి మాత్రమే సమర్పించాలని, జనవరి 1, 2025 కి ముందు గా సమర్పించిన వాటిని పరిగ ణలోకి తీసుకోవడం జరగదన్నారు. ఈ విషయాన్నీ ప్రభుత్వ పెన్షన్ల దారులు గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఒక వేళ ముందుగా సమర్పించినప్పటికీ తిరిగి జనవరి 1, 2025 తర్వాత మరోసారి ఫిబ్రవరి 28 లోగా విధిగా సమర్పించాలన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రభుత్వ ఫించనుదారులు అందరూ గమనించలని కోరారు.

### మీడియా ప్రతినిధులపై

## మోహన్ బాబు అరాచకం

- **ప్రజా సంబంధాలతో ఉండే జర్నలిస్టులపై దాడి సరికాదు**
- **మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేసి,చర్యలు తీసుకోవాలి**
- **కుడుపూడి సారథి,ముప్పాళ్ళ సుబ్బారావు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** హైదరాబాదులో టీవీ9 జర్నలిస్ట్ రంజిత్ పై దాడిని ఖండిస్తూ రాజమండ్రిలో రాజమండ్రి ప్రెస్ క్లబ్, ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ప్రెస్ క్లబ్ నుండి జాంపేట గాంధీ విగ్రహం వరకు చేపట్టిన నిరసన ర్యాలీలో





రాజమండ్రి జర్నలిస్టులు,పలు జర్నలిస్ట్ సంఘాలు,పాల్గొన్నారు. ఒక ఉన్నత స్థానంలో ఉన్న మోహన్ బాబు దాడి చాలా దారుణ మని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు అన్నారు.కుడుపూడి పార్థసారథి, ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ప్రజా సంబంధాలతో ఉండే జర్నలిస్టులపై దాడి సరికాదు, మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు అరాచకం, జర్నలిస్టుపై దాడి ఘటన చాలా బాధ కలిగించింది,సమాజంలో పలుకుబడి ఉన్న వాళ్ల వ్యవహారాలను..మోహన్‌బాబు ప్రవర్తన దిగజారినట్టు అనిపించింది.. జర్నలిస్ట్‌పై దాడి చేయడం తప్పు,తక్షణమే మోహన్ బాబు ను అరెస్ట్ చెయ్యాలి,చర్యలు చేపట్టాలి, భాదితుడు కెమెరామెన్ కు న్యాయం చెయ్యాలి డిమాండ్ చేశారు.ఈ నిరసనలో సీనియర్ పాత్రికేయులు అబ్రహం లింకన్, రమేష్ రాజా, రాజమండ్రి మీడియా పాత్రికేయులు టీవీ9 సత్య,సుమన్ టీవీ విక్రమ్, మేడపాటి శ్రీనివాసరెడ్డి,సంధ్య పేపర్ స్టాఫ్ రిపోర్టర్ నమ్మి శ్రీనివాస్,సి ఛానల్ తలుపుల రావు, ఈవేళ వెంకట్రావు,జీ తెలుగు ప్రసాద్,హెచ్ఎంటీవీ చిరంజీవి రెడ్డి,6టీవీ చంటిబాబు, విశ్వంవాయిస్ న్యూస్ రత్న కిషోర్,ఆంధ్రసింహం మోరంపూడి సోమరాజు,ఐ న్యూస్ రిపోర్టర్ డి.శ్రీనివాస్, గోపాల కృష్ణ, కెమెరామెన్లు గణేష్ వేగి, ప్రసాద్, సతీష్, దుర్గాప్రసాద్, రసూల్, వీర బాబు, బాలు, కృపానందం, శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్ సత్య నారాయణ, ప్రెస్ క్లబ్ రమణ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

### టిడిపి సభ్యత్వం ఉంటేనే

## చంద్రన్న బీమా

**- ఎస్సీ సెల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మాసా రామ్ జోగ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైఎస్ఆర్సిపి రోజురోజుకు పెరుగుతున్న కూటమి ప్రభుత్వ అరాచకాలు.. అసలు మన రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..? అంటే లేదనే సమాధానం వస్తుంది, పేద వారికి అనారోగ్యం వచ్చి మృతి చెందిన , ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి వచ్చే బీమా వర్తించాలంటే , వారు తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కావాలి. వారు అనగా కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమంది వ్యక్తికి రూపాయలు 100 చొప్పున టిడిపిలో సభ్యత్వ రుసుము చెల్లించి పార్టీ కార్యకర్తలు అయితేనే భీమా వర్తిస్తుందట, లేకుంటే అంతే సంగతట , అలాగే ప్రమాదవశాత్తు మరణిస్తేనే మట్టి ఖర్చు ఇస్తారట ,అది కూడా టిడిపి కార్యకర్తలుగా సభ్యత్వం ఉంటేనే నట ,ఇది కూడా బహిరంగంగా ఆర్పీల ద్వారా , మరియు వార్డుల్లో ముఖ్య నాయకులు ద్వారా, బెదిరింపులు ,ఇంతగా దిగజారిన కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనపై అన్యాయాన్ని నిలదీస్తానన్న పవన్ కళ్యాణ్ ఏమి సమాధానం చెప్తారు, ఎవరైనా స్వచ్ఛందంగా ప్రశ్నిస్తే నిరంకుశ అరెస్టులు,రక్తపాతాలు, ఇదేనా రెడ్-బుక్..రాజ్యాంగం.. ? త్వరలో ప్రజలే సరైన సమాధానం చెప్తారు అని ఎస్సీ సెల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మాసా రామ్ జోగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 26న పీఎంపీ డే వేడుకలను జయప్రదం చేయండి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డిసెంబర్ 26వ తేదీ గురువారం రాజమండ్రి ది రెడ్డీస్ ఫంక్షన్ హాల్లో ది పీఎంపీ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే పీఎంపీ డే వేడుకలకు ప్రతీ పీఎంపీ హాజంవ్వాలని పీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు పిలుపునిచ్చారు. బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమండ్రి శాఖ సమావేశం మండల ఉపాధ్యక్షులు కేవీఎస్ఎన్ రెడ్డి అధ్యక్షతన హుక్కుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ది పీఎంపీ అసోసియేషన్ 62వ వ్యవస్థాపక దినోత్సవం రాష్ట్రం అంతా అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందులో బా గంగా ఈనెల 26వ తేదీన రాజమండ్రి లో మన జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు లో స్థానిక మెడిసేఫ్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ కె ప్రదీప్ అత్యవసర పరిస్థితుల్లో పీఎంపీలు అం దించే ప్రాథమిక వైద్యం గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, మండల కార్యదర్శి మట్టా రమేష్,మండల కోశాధికారి యు ప్రసాద్ బాబు, ఎ సురేష్ బాబు, సుంకర శ్రీనివాస్,కె లక్ష్మీ నారాయణ, బాబూజీ లతో పాటు సభ్యులు హాజరయ్యారు. అనంతరం డాక్టర్ ప్రదీప్ ను సభ్యులు సత్కరించారు.

## విద్యార్థులు మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడం ద్వారానే మానవ హక్కులు సాధించుకోవచ్చునని హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా ఎస్ కే ఆర్ గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చైర్పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ,డి ఎల్ ఎస్ మాజీ సభ్యులు, లీగల్ సెల్ సభ్యులు తొర్లపాటి శీతల్ హాజరయ్యారు.

**ప్రశ్నించడం ద్వారానే హక్కులు సాధించవచ్చు**
**ఎస్.కె.ఆర్ ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం**
**మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించిన హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి**

ఈ సందర్భంగా మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు తాళ్లూరి ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు మానవహక్కులపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో మనిషి స్వేచ్ఛగా సమానత్వంగా తమ హక్కులు కాపాడుకునే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని వివరించారు. ప్రతి వ్యక్తికి కొన్ని నిర్దిష్టమైన




హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. స్వేచ్ఛగా జీవించే హక్కు, విద్యా హక్కు సమానత్వం తదితర హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. విద్యార్థినిలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

సమాజంలో గౌరవం కాపాడు కుంటూ హక్కులను పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చదువులో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థిని లు బి.దేవి, ఎస్.రాజేశ్వరి, ఎన్.లక్ష్మీదేవిలకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగరత్నం,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీరజ,డాక్టర్ శ్రీవల్లి,సాక్షి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీఆకాంక్ష పుస్తకాలు పంపిణి

హైదరాబాద్,రాంనగర్, విశ్వం వాయిస్ న్యూస్: శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి ప్రతి నెల నిర్వహించే కార్యక్రమల్లో భాగంగా నేడు రాంనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నోటేబుక్స్ అందించడం జరిగింది. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో నోట్ బుక్స్ పంచి పెడతామని,ఈ సారి శాంతా వసంత చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఈ కార్యక్రమము నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్తమము లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డా.సురేష్ కుమార్,పాఠశాల సిబ్బంది మాధవి,వాణి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ లో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌పై 'సిట్' ఏర్పాటు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:
రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఈ బృందంలో సీఐడీ ఎస్పీ బి.ఉమా మహేశ్వర్‌తో పాటు మరో నలుగురు డీఎస్పీలు ఉంటారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.







## అట్టహాసంగా
# చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

**సినీ నటి శ్రీలీల చేతులమీదుగా ఆరంభం**
**హాజరైన ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి, గోరంట్ల,పలువురు ప్రముఖులు**





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజమండ్రి వస్త్ర,బంగారు ఆభరణాల ప్రపంచంలో చెన్నై షాపింగ్ మాల్ వచ్చిచేరింది. ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్ ని సినీ నటి శ్రీలీల బుధవారం ఉదయం ప్రారంభించారు. నగర శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. బుడ్డిగ శ్రీనివాస్, సూరవరపు శ్రీనివాస్, మన్యం ఫణి, భీమశంకరం, చలుమూరి శ్రీనివాస్, ఇన్నమూరి దీపు, జె ఎం వి పార్థసారథి, పులవర్తి వెంకటేష్, సూరంపూడి శ్రీహరి, చిక్కాల బాబులు,బ్రహ్మాజీ, ఇంకా పలువురు వ్యాపారవేత్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం వృద్ధిచెందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మాట్లాడుతూ రూ 99నుంచే వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని, కాంబో ఆఫర్లు ఇస్తున్నామని తెలిపారు. బంగారు ఆభరణాలను అతితక్కువ తరుగు, అలాగే మజూరి లేకుండా చెన్నై షాపింగ్ మాల్ అందిస్తుందని తెలిపారు.
నగరంలో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా సందడి నెలకొంది అలాగే ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిబ్బంది పలు జాగ్రత్తలు తీసుకున్నారు.



# పల్లెటూరి ప్రయాణికులే లక్ష్యంగా దోపిడీలు

## వృద్ధులే టార్గెట్



గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్
పల్లెటూరు నుండి వచ్చే సుమారు 55 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు గల వారిని టార్గెట్ చేసుకొని మోసం చేయడంలో ఆరితేరిన నలుగురు మోసగాళ్ళని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎలాగైనా డబ్బు సంపాదించాలి అనే నెపంతో నలుగురు నిందితులు ఒక ఆటోను అధిక తీసుకున్నట్లు తెలిపారు.పల్లెటూరి నుండి వచ్చే వ్యక్తులను టార్గెట్ చేసుకొని, వారు ఎక్కడికి వెళ్లాలి అని అడిగి తెలుసుకుని, ఆటో అటే వెళుతుంది అని నమ్మ పలికే వారని తెలిపారు.ఆటోలో ఒకే వ్యక్తిని ఎక్కించుకుని, మిగతా సీటులో ప్రయాణికుల్లా మరో ముగ్గురు ఈ నిందితులే ఎక్కే వారన్నారు. ఊరి చివర గల నిర్మానుష ప్రాంతానికి తీసుకువెళ్లి నిలువు దోపిడి చేయటంలో ఆరితేరారని తెలిపారు. ఈ నిలువు దోపిడీకి గురైన వ్యక్తులు తెనాలి త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో లబోదిబోమంటూ కేసులు పెట్టారని తెలిపారు. ఈ కేసును సవాలుగా తీసుకున్న తెనాలి డిఎస్పి జనార్ధన్ ఆధ్వర్యంలో సీఐ రమేష్ ఎంతో కష్టపడి కేసును ట్రేస్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసు కు సంబంధించి నిందితులైన బడుగు శ్యాంసన్,ఎలమంచి రామారావు, ఓర్పు వెంకటేష్, కూరపాటి శ్రీనివాసరావు ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. చట్ట వ్యతిరేకమైన పనుల్లో ఎంతటి వారి ఉన్న ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. కేసులో ప్రతిభ చూపించిన పోలీస్ సిబ్బందికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి సుప్రజ, డి.ఎస్.పి లు జనార్ధన్, సీతారామయ్య, సీఐ శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


# సైబర్ క్రైమ్ గురించి వీడియో కాంటెస్ట్



గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్
గుంటూరు జిల్లా ఎస్పి.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా ఈస్ట్ సబ్ డివిజన్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సీఐ వై.వి సోమయ్య పర్యవేక్షణలో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ వారు తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని సెయింట్ లూథరన్ హైస్కూల్ నందు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఆ కార్యక్రమంలో హైస్కూల్ స్టూడెంట్స్ కు సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించి వారి సమక్షంలో పోస్టర్స్ గోడ పత్రికలు ను ఆవిష్కరించారు, ఈ సైబర్ క్రైమ్ అవగాహనా వారోత్సవాలు లో భాగంగా హైస్కూల్ విద్యార్థులును సైబర్ క్రైమ్ గురించి షార్ట్ ఫిలిం వీడియో కాంటెస్ట్ లో పాల్గొని బహుమతులు గెలుచుకోవడం తో పాటు ప్రజలలో అవగాహన కల్పించవలెనని పాత గుంటూరు పోలీస్ వారు కోరడమైనది. సైబర్ క్రైమ్ గురించి షార్ట్ ఫిలిం వీడియో కాంటెస్ట్ లలో పాల్గొనువారు 16 సం.,ల నుండి 22 సం.,ల వయస్సు లోపు వారు అయి ఉండాలి,సైబర్ క్రైమ్ గురించి షార్ట్ ఫిలిం వీడియో 5 నిమిషముల నుండి 8 నిమి షముల లోపు ఉండాలి. సైబర్ క్రైమ్ గురించి షార్ట్ ఫిలిం వీడియో లో పాత్రధారులు 6 గురు నుండి 7 గురు వరకు ఉండవచ్చును. జిల్లా స్థాయి లో మొదటి బహుమతి రూ.25,000 రెండవ బహుమతి రూ.20,000, మూడవ బహుమతి రూ.15,000 ఈ వీడి యోలో పాలుపంచుకున్న వారికి రూ.5000 బహు మతులు అందజేయాలని తెలియపరచ డమైనది, సైబర్ క్రైమ్ గురించి వీడియోలు తీసి డిసెంబర్ 15వ తేదీ లోపు పంపించవలసిందిగా కోరుచున్నారు.

# జల సంరక్షణ చర్యలు చేపట్టండి

**- భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారించండి**
**- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం.**
**- 2027 జూన్ కల్లా పోలవరం పూర్తి చేస్తాం**
**- జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్**



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:
జిల్లాల్లో జల వనరుల సంరక్షణ చర్యలకు అధిక ప్రాధాన్యమిచ్చి పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో జలవనరుల విభాగం ఇచ్చిన ప్రజెంటేషన్ పై ఆయన స్పందిస్తూ జలవనరులను సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యమన్నారు. దురదృష్టవశాత్తు గత ఐదేళ్ల డ్యామ్ లు, కాలువ నిర్వహణ, గేట్ల మరమ్మత్తులు పూర్తిగా వదిలేశారని, ప్రాజెక్టు గేటు కొట్టుకుపోతే తిరిగి అమర్చేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకురాని దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ఈ సారి మనం సమర్థవంతంగా జలవనరులను ఉపయోగించుకున్నామన్నారు. నీరు వృధా కాకుండా దాదాపుగా అన్ని రిజర్వాయర్లను నీళ్లతో నింపుకోగలిగామన్నారు. కాలువల మరమ్మతులు పర్యవేక్షించాలన్నారు. వచ్చే రెండు సీజన్లలో కనీసం 8 మీటర్లలో భూగర్భ జలాలుండేలా చూసుకోవాలన్నారు. నదుల అనుసంధానం క్లిష్టమైన లక్ష్యమని, దానికి రూ.లక్ష కోట్లు అవుతుందని, అయితే కేంద్రం సహకారంతో ఎలా ముందుకెళ్లాలనేది ఆలోచిస్తా మన్నారు. కృష్ణా–గోదావరి నదులను అనుసంధానం చేస్తే రాయలసీమ సస్యశామలవుతుందన్నారు.

2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం

పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తెలిపారు. ఈసారి వరుణుడు కరుణించాడని, అన్ని జలాశయాలు నింపుకోగలిగామన్నారు. అయితే క్లౌడ్ బరస్ట్ లు ఎక్కువగా సంభవిస్తున్నాయన్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్ లు జరగడం వల్ల జిల్లాలో అనూహ్యంగా వర్షాలు కురిశాయన్నారు. బుడమేరు ఎగువ ప్రాంతంలో కూడా అనూహ్యంగా ఇలా జరగడం వల్లే వరదలు సంభవించాయన్నారు. భవిష్యత్తులో ఈ క్లౌడ్ బరస్ట్ లు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని, వాటిని ఎలా ఎదుర్కోవాలనేదానిపైన పనిచేస్తున్నామన్నారు. జిల్లాల్లో కలెక్టర్లంతా నరేగా పనుల్లో చెక్ డ్యామ్ ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లాల్లో అధనంగా నీరు నిల్వ చేయడానికి అవకాశమున్న కొత్త ప్రాంతాలను అన్వేషించాలన్నారు. పులిచింతల డ్యామ్ నిండుగా ఉందని, ఈ డ్యామ్ నుంచి వచ్చే జూన్ ఖరీఫ్ సీజన్ కు నీళ్లు విడుదల చేస్తామన్నారు.
వర్షాలు బాగా కురవడం వల్ల రాష్ట్రంలో భూగర్భ జల మట్టం కూడా పెరిగిందన్నారు.

## ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో ఘనంగా
# ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

**- హాజరైన పులువురు మేధావులు,ప్రముఖులు, ప్రతినిధులు**



హైదరాబాద్, కింగ్ కోటి, విశ్వం వాయిస్ న్యూస్: సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను హైదరాబాద్ కింగ్ కోటి లోని తెలంగాణా సారస్వత పరిషత్ లో తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా.లోయపల్లి నర్సింగ్ రావు, డా.మార్గం విజయ్ పటేల్ సహకారంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ జాతీయ ఎస్సి కమీషన్ మెంబర్ కె. రాములు,తెలంగాణా రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బి. ఎస్. రాములు,ప్రముఖ సైకాలాజిస్ట్ మరియు హిప్నో థెరపిస్ట్ డా.హిప్నో పద్మ కమలాకర్,తెలంగాణా హైకోర్టు న్యాయవాది రమేష్ కదారి హాజరయ్యారు.ఈ కె. రాములు, బి. ఎస్. రాములు మాట్లాడుతూ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కుల, మతాలకు అతీతంగా అందరూ సమానులే అని భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కేలా చూడాలని చేస్తున్న న్యాయ పోరాటలు చాలా గొప్పవన్నారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ హక్కుల పరిరక్షణలో భాగంగా కుటుంబాల్లో చిన్న చిన్న విషయాలకు ఘర్షణలు పడుతున్నారని పేర్కొన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకొని ఉంటే ఎటువంటి సమస్యలు రావు అన్నారు. కొప్పుల విజయ్ కుమార్ లాంటి వ్యక్తులు సమాజానికి చాలా అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు. నేషనల్ బోర్డు నెంబర్ మార్గం విజయ పటేల్, బోర్డు డైరెక్టర్ కొప్పుల రవి బాబు, హైకోర్టు అడ్వకేట్ కదారి రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం, అందులోని ఆర్థికల్స్, హక్కులు, బాధ్యతలు గురించి వివరించారు. అనంతరం జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్,తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా.లోయపల్లి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఆర్టికల్ 14 ప్రకారం అందరూ సమానులే అని అన్నారు. సమానత్వం మన హక్కు అని పేర్కొన్నారు. అదేవిదంగా ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ జీవించే హక్కు ఉందన్నారు. హత్యలు, ఆత్మ హత్యలు నేరం అని అన్నారు. తమకు హక్కులు, స్వేచ్ఛ ఉన్నాయని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ఉండడం మీ బాధ్యత అని గుర్తు చేశారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి భారత్ సేవా పురస్కార్ అవార్డ్స్ అందించి, ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జి హన్మ గౌడ్,సౌత్ ఇండియా వైస్ చైర్మన్ డా.జూపెల్లి తిరుమల రావు, డా.సంపత్ గౌడ్, తెలంగాణా రాష్ట్ర వైస్ చైర్మన్ డా. కస్తూరి లక్ష్మా రెడ్డి,రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ దత్తద్రి గౌడ్,షేక్ సత్తార్, రాష్ట్ర ఉమెన్ చైర్మన్ పూదరి రాజేశ్వరి, రాష్ట్ర డైరెక్టర్ మాలేపు నారాయణ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ మధుకర్, రాష్ట్ర ఆర్టిఐ సెల్ చైర్మన్ కే నారాయణ తో పాటు సుమారు 300 మంది పాల్గొనడం జరిగింది.

## ఆగ్నేయ-నైరుతి బంగాళాఖాతంలో
# తీవ్ర అల్పపీడనం

**రాగల 24 గంటల్లో శ్రీలంక-తమిళనాడు తీరాల దిశగా పయనం**
**ఏపీ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు**



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:
బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. ప్రస్తుతం ఇది ఆగ్నేయ-నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతోంది. ఇది క్రమంగా బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అంచనా వేస్తోంది. రానున్న 24 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా పయనించి శ్రీలంక-తమిళనాడు తీరాల దిశగా వస్తుందని పేర్కొంది. దీని ప్రభావంతో ఏపీ కోస్తా జిల్లాలు, రాయలసీమ, యానాం ప్రాంతాల్లో ఈ నెల 11, 12 తేదీల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఈ నెల 11 నుంచి 13 వరకు బంగాళాఖాతంలోకి మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. కాగా, తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఏపీ దక్షిణ కోస్తా జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశం మేఘావృతమై ఉంది. చాలా ప్రాంతాల్లో గాలులు వీస్తున్నాయి. దాంతో చలి పెరిగింది.

# డంపింగ్ యార్డుల నుంచి విముక్తి



గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్
ఉమ్మడి జిల్లాలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో డంపింగ్ యార్డుల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ఎమ్‌డి అనిల్ కుమార్‌రెడ్డి, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిందాల్ ఏపీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంవి చారి, ఇతర అధికారులతో కలిసి యడ్లపాడు మండలం కొండవీడు పంచాయతి పరిధిలోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ని మంత్రి నారాయణ మంగళవారం పరిశీలించారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్లు, సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల, పొన్నూరు, తెనాలి 6 మున్సిపాలిటీల్లో ఉత్పన్నమవుతున్న వ్యర్థాలు, డంపింగ్ యార్డ్‌ల సమస్యకు ఈ ప్లాంట్ వల్ల శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. 2014-19 మధ్యలో ఘన వ్యర్థాల నిర్వహణపై వివిధ రాష్ట్రాలు, దేశాల్లో అధ్య యనం చేసి ఉత్తమ విధానాలతో ఆంధ్రప్రదేశ్‌లో 10 ప్రాంతాల్లో ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా గుంటూరులో ఈ ప్లాంటును ఏర్పాటు చేశామన్నారు. రాబోయే మూడేళ్లలో అన్ని మునిసిపాలిటీల్లో సాలిడ్, లిక్విడ్ వేస్ట్ నిర్వహణ, తాగునీరు, రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అమృత్-2, ఏఐఐబి నిధుల వినియోగంపై నిర్లక్ష్యం వలన కేంద్ర ప్రభుత్వం నుండి అందే నిధులు సక్రమంగా అందలేదని, త్వరలో వాటి సద్వినియోగంపై దృష్టి పెడతామని చెప్పారు. కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ వందల టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేస్తున్నా చుట్టు పక్కల ప్రజలకు ఏ విధమైన సమస్యా లేకుండా ప్లాంట్‌లను నిర్వహిస్తున్నారన్నారు. ప్లాంట్ నిర్వహణ సమర్థతను గుర్తించి కాలుష్య నియంత్రణ మండలి అవార్డ్‌లను కూడా జిందాల్‌కు అందించిందన్నారు.
ఇటువంటి ప్లాం ట్‌లు ప్రతి జిల్లాలో నిర్మాణం చేయడం ద్వారా రోజురోజుకి పెరుగుతున్న వ్యర్థాల నిర్వ హణకు పరిష్కారం దొరుకుతుందన్నారు. పుల్లారావు మాట్లాడుతూ తడి, పొడి వ్యర్థాలను కూడా ప్రాసెస్ చేయడం జిందాల్ ప్లాంట్ ప్రత్యేకతని చెప్పారు.



## సనా ఫ్యాషన్ ఫార్వర్డ్

సనా సయీద్, ప్రసిద్ధ కుచ్ కుచ్ హోతా హై నుండి మనోహరమైన అంజలి మరియు ఆమె బెల్ట్ క్రింద హిట్‌ల అమరికతో కూడిన వినోదిని మరోసారి తన ఫ్యాషన్-ఫార్వర్డ్ పిజాజ్‌ను ఆమె ప్రదర్శించింది. తన మెరుస్తున్న లుక్స్ నుండి పునరుజ్జీవనం పొందుతున్న సనా, గ్రిఫిత్ అబ్జర్వేటరీలో తన తర్వాత విహారయాత్ర నుండి షాకింగ్ చిత్రాలను పోస్ట్ చేసింది. ఆదర్శవంతమైన అథ్లెటిక్ టచ్‌తో సహా ఫర్నిష్‌ను పూర్తి చేసింది. వెల్నెస్ మరియు డిజైన్‌ను కలపడానికి ఒక ఘనమైన సందర్భాన్ని చేసింది. పోస్ట్‌కి ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఆమె చూసినంత ప్రేరణాత్మకంగా ఉంది, "ఈ రోజుల్లో ఎవరూ మీకు చెప్పనట్లయితే, మీరు చాలా గొప్పగా చేస్తున్నారు. ఫెయిర్ గోయింగ్, మీకు ఇది ' ఈ ఎనేబుల్ సందేశం ఆమె అభిమానులతో పంచుకుంది. వారు తమ ప్రయాణాన్ని గ్రహించేటప్పుడు నిశ్చయించుకొని తమను తాము అంగీకరించాలని గుర్తు చేస్తున్నారు. స్క్రీన్‌పైనా లేదా ఆమె వ్యక్తిగత సంస్థలలో అయినా, ఆమె ప్రతి అడుగులోనూ నిశ్చయత మరియు శైలిని ప్రేరేపించే ఆరాధించే గుర్తింపుగా మిగిలిపోయింది.

## అత్యధిక వేగంగా 1000 కోట్లు రాబట్టిన సినిమాలివే..




భారత సినిమా చరిత్రలో 1000 కోట్ల గ్రాస్ మార్క్‌ను అధిగమించడం అనేది ఇప్పుడు ప్రతీ పాన్ ఇండియా మేకర్స్ కు మొదటి టార్గెట్. ఇక టాలీవుడ్ సినిమాలకు ఇది సాధ్యం అవుతుందని ఎవరు ఊహించలేదు. కొన్నేళ్ల క్రితం వరకు బాలీవుడ్ సినిమాలే బాక్సాఫీస్‌ను ఎలాయి. ఇక బాహుబలి నుంచి సౌత్ సినిమాలు ఆ టార్గెట్‌ను అందుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇక బాహుబలి 2 అనంతరం ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 వంటి సినిమాలు ఈ మార్క్‌ను అధిగమించడమే కాదు, కొత్త రికార్డులను సృష్టించాయి. అయితే ఇప్పుడు ఆ రికార్డులను కొత్త దశకు తీసుకెళ్లిన చిత్రం పుష్ప 2: ది రూల్. అల్లు అర్జున్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే 1000 కోట్ల గ్రాస్ మార్క్‌ను చేరి అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఇండియన్ ఫిల్మ్‌గా నిలిచింది. పుష్ప 2: ది రూల్ సునామీని ఇండియన్ బాక్సాఫీస్‌తో పాటు అంతర్జాతీయ బాక్సాఫీస్ కూడా ఎదుర్కొంటోంది. కేవలం ఆరు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 1000 కోట్ల గ్రాస్‌ను రాబట్టి ఇండియన్ సినిమాల్లోనే అత్యంత వేగంగా ఈ క్లబ్‌లో చేరిన చిత్రంగా రికార్డు సృష్టించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతి పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇక పాత రికార్డులను సైతం తుడిచిపెట్టింది. అంతకుముందు ఈ ఘనత బాహుబలి 2కి దక్కింది. బాహుబలి 2 సినిమా 10 రోజుల్లో 1000 కోట్ల మార్క్‌ను దాటింది. ఆ తర్వాత ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 సినిమాలు ఈ ఘనతను 16 రోజుల్లో అందుకున్నాయి. కాగా, షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ 18 రోజుల్లో 1000 కోట్ల గ్రాస్ మార్క్‌ను చేరింది. ఆ తర్వాత పఠాన్ సినిమా 27 రోజుల్లో ఈ ఘనత సాధించి, అదే ఏడాది బాలీవుడ్‌ను రిప్రజెంట్ చేసింది. కానీ పుష్ప 2 ఈ లెక్కలన్నింటినీ కొత్త ఎత్తుకు చేర్చింది. పుష్ప 2 కోసం ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ రికార్డులను బ్రేక్ చేసే స్థాయిలో ఉంది. సుకుమార్ తన డైరెక్షన్‌తో ఈ సినిమాను పాన్-ఇండియా హిట్‌గా మార్చాడు. ముఖ్యంగా మాస్ మరియు క్లాస్ ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ దగ్గర సునామీ సృష్టిస్తోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్ నటన, మ్యూజిక్, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఈ చిత్రానికి పుష్ప 1 క్రేజ్ ఎంతగానో హెల్ప్ అయ్యింది. దీంతో హిందీలో బాక్సాఫీస్ లెక్కలు జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాయి. ఇకపై 1000 కోట్ల క్లబ్‌లో చేరే సినిమాల సంఖ్య పెరుగుతుండడం చూస్తుంటే, టాలీవుడ్ సినీ పరిశ్రమ ప్రపంచస్థాయిలో ఎదుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

## రాబిన్ హుడ్ రిలీజ్ కోసం నితిన్ విశ్వప్రయత్నం !



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. ఇప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాబిన్ హుడ్.. త్వరలోనే థియేటర్లలో రిలీజ్ కానుంది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20వ తేదీన సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్.. కొద్ది రోజుల క్రితమే అనౌన్స్ చేశారు. రాబిన్ హుడ్ మూవీలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా యాక్ట్ చేస్తుండగా.. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే వెంకీ, నితిన్ కాంబోలో వచ్చిన భీష్మ సినిమా సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. దీంతో రాబిన్ హుడ్ పై అంతా మంచి అంచనాలు పెట్టుకున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని ఆశిస్తున్నారు. రీసెంట్‌గా ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్.. అడ్వెంచర్ అండ్ హైలీ ఎంటర్టైనింగ్ టీజర్ ను రిలీజ్ చేశారు. సినిమాపై హైప్ క్రియేట్ అయ్యేలా కూడా చేశారు. వన్ మోర్ టైమ్ అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేయగా.. మంచి స్పందన వచ్చింది.

క్రీడా వాయిస్

## చరిత్ర సృష్టించిన షాహిన్ అఫ్రిది..!




పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ అరుదైన ఘనత సాధించాడు. టీ20 ఫార్మాట్‌లో 100 వికెట్ల మార్క్ అందుకున్నాడు. ఈ క్రమంలో మూడు ఫార్మాట్లలో 100 వికెట్లు సాధించిన తొలి పాకిస్థాన్ బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఓవరాల్‌గా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఘనత అందుకున్న నాలుగో బౌలర్‌గా షాహిన్ అఫ్రిది రికార్డులకెక్కాడు. అతని కంటే ముందు టిమ్ సౌథి (న్యూజిలాండ్), షకిబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్), లసిత్ మలింగ (శ్రీలంక) ఈ ఘనత అందుకున్నారు.అయితే ఈ రికార్డు సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా షాహిన్ అఫ్రిది నిలిచాడు. 24 ఏళ్ల 248 రోజుల వయస్సులో షాహిన్ మూడు ఫార్మాట్లలో 100 వికెట్ల మార్క్ సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు టిమ్ సౌథి పేరిట ఉండేది. సౌథి 32 ఏళ్ల 319 రోజుల వయస్సులో ఈ రికార్డు అందుకున్నాడు. కాగా, డర్బన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో షాహిన్ ఈ ఘనత సాధించాడు. పీటర్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకుని టీ20ల్లో 100 వికెట్ల మార్క్ అందుకున్నాడు.అయితే పాకిస్థాన్ తరఫున టీ20ల్లో 100 వికెట్లు సాధించిన మూడో బౌలర్ షాహిన్ అఫ్రిది. అంతకుముందు ఈ ఘనతను హారిస్ రవూఫ్, షాదబ్ ఖాన్ సాధించారు. హారిస్ రవూఫ్ 71 మ్యాచ్‌ల్లో, షాహిన్ 74 టీ20ల్లో 100 వికెట్లు సాధించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. పాకిస్థాన్ 11 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 183 పరుగులు చేసింది. డేవిడ్ మిల్లర్ (82బీ 40 బంతుల్లో, 4 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసం సృష్టించాడు. జార్జ్ లిండే (48బీ 24 బంతుల్లో, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది (3/22), అబ్రార్ అహ్మద్ (3/37) చెరో మూడు వికెట్లు, అబ్బాస్ అఫ్రిది (2/30) రెండు, సూఫీ ముఖీమ్ (1/53) ఒక్క వికెట్ తీశారు. అనంతరం ఛేదనకు దిగిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 172 పరుగులే చేసింది.

## అగ్రస్థానానికి ఇంగ్లండ్ రైజింగ్ స్టార్ హ్యారీ బ్రూక్



ఐసీసీ టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ రైజింగ్ స్టార్ హ్యారీ బ్రూక్ అగ్రస్థానానికి ఎగబాకాడు. తన సహచర ఆటగాడు జో రూట్‌ను వెనక్కినెట్టి వరల్డ్ నంబర్ వన్ టెస్టు బ్యాటర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌పై సెంచరీ బాది ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపాడు. రూట్ కంటే ఒక్క పాయింటు ఎక్కువ సాధించి టాపర్‌గా నిలిచాడు. రూట్‌కు 897 రేటింగ్ పాయింట్లు కాగా, 25 ఏళ్ల హ్యారీ బ్రూక్ 897 పాయింట్లతో కొనసాగుతున్నాడు. ఈ ఏడాది జులైలో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ నుంచి జో రూట్ అగ్రస్థానాన్ని అందుకున్నాడు. తన కెరీర్‌లో ఇప్పటివరకు తొమ్మిది సార్లు నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగిన రూట్.. బ్రూక్ రాకతో రెండో స్థానానికి పడిపోయాడు. కాగా, అడిలైడ్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 140 పరుగులతో సత్తాచాటిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఆరు స్థానాలు ఎగబాకి అయిదో ర్యాంక్‌కు చేరుకున్నాడు. శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 78, 66 పరుగులతో సత్తాచాటిన దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా మూడు ర్యాంక్‌లు మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో ఉన్నాడు. మూడు, నాలుగు స్థానాల్లో కేన్ విలియమ్సన్, యశస్వీ జైస్వాల్ ఉన్నారు. టాప్-10లో భారత బ్యాటర్లలో జైస్వాల్‌తో పాటు రిషభ్ పంత్ ఉన్నాడు. మూడు స్థానాలు కోల్పోయి తొమ్మిదో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లి ఆరు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. పెర్త్ టెస్టులో అజేయ సెంచరీ చేసిన కోహ్లి అడిలైడ్ టెస్టులో 7, 11 పరుగులు చేశాడు. మరోవైపు బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అడిలైడ్ టెస్టులో రాణించిన ప్యాట్ కమిన్స్ నాలుగో స్థానానికి, మిచెల్ స్టార్క్ 11వ స్థానానికి ఎగబాకారు. ఇక టెస్టు ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ రెండు స్థానాలు ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు.

## పది వికెట్ల తేడాతో ఓటమిపాలైంది




పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియాపై భారత్ సంపూర్ణ ఆధిపత్యం చెలాయించింది. 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కానీ అడిలైడ్ వేదికగా జరిగిన డే/నైట్ టెస్టులో ఘోర పరాజయాన్ని చవిచూసింది. పది వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. సిరీస్‌లో ఆధిక్యాన్ని 1-1తో సమం చేసుకుంది. అయితే అడిలైడ్ టెస్టు గురించి విశ్లేషిస్తూ ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ట్రావిస్ హెడ్ మహ్మద్ సిరాజ్ మధ్య జరిగిన వాగ్వాదం గురించి మాట్లాడుతూ.. సిరాజ్ గురించి ఆందోళన చెందానని పాంటింగ్ అన్నాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం రిఫరీ నుంచి సిరాజ్ ఎదుర్కోవాల్సిన పరిణామాలపై ఆందోళన పడ్డానని తెలిపాడు. రెండో ఇన్నింగ్స్‌లో హెడ్‌ను సిరాజ్ ఔట్ చేసిన అనంతరం ఇద్దరి వాగ్వాదం జరిగింది. క్లీన్ బౌల్డ్ అయిన తర్వాత హెడ్.. సిరాజ్‌ను చూస్తూ మాటలతో బదులిచ్చాడు. మరోవైపు సిరాజ్ ఇక వెళ్లిపో.. అంటూ సింబాలిక్‌గా చెప్పడంతో వాతావరణం వేడెక్కింది. అయితే దీనిపై ట్రావిస్ హెడ్ స్పందిస్తూ.. తాను బాగా బౌలింగ్ చేశావని మెచ్చుకున్నానని, కానీ సిరాజ్ మాత్రం అపార్థం చేసుకున్నాడని అన్నాడు. మరోవైపు సిరాజ్ మాట్లాడుతూ.. ట్రావిస్ హెడ్ అబద్ధాలు చెప్పాడని, టీవీలో రిప్లే చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని తెలిపాడు. మొత్తంగా మ్యాచ్ ముగిసిన అనంతరం ఇద్దరూ కలిసిపోయారు. ఈ సంఘటనను వదిలేసి ముందుకు సాగుతామని వెల్లడించారు. ఈ సంఘటనపై ఐసీసీ సీరియస్ అయ్యింది. హెడ్-సిరాజ్‌లపై మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించింది. అంతేగాక ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చింది. కాగా, ఈ గొడవపై రికీ పాంటింగ్ మాట్లాడుతూ.. "బాగా బౌలింగ్ చేశావని హెడ్ అన్నాడు. అయితే అంతకంటే ముందు బంతికి సిక్సర్ బాదడంతో సిరాజ్ అంత హ్యాపీగా ఉండటం కష్టమే. నేను ఆ సమయంలో కామెంటరీ బాక్స్‌లో ఉన్నాను. డ్రెస్సింగ్ రూమ్ వైపు చూపిస్తూ సాగనంపడాన్ని మ్యాచ్ రిఫరీ-అంపైర్లు ఇష్టపడరు" అని పేర్కొన్నాడు.

## వరల్డ్ రికార్డ్‌పై కన్నేసిన రవిచంద్రన్ అశ్విన్



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను అరుదైన ఘనత ఊరిస్తోంది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 120 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచేందుకు అశ్విన్ 5 వికెట్ల దూరంలో నిలిచాడు. బ్రిస్బేన్ వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో అశ్విన్ ఐదు వికెట్లు తీస్తే ఈ ఫీట్ అందుకోనున్నాడు. ప్రస్తుతం ఈ ఘనతకు ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లయన్ చేరువలో ఉన్నాడు. అతను 28 మ్యాచ్‌ల్లో 118 వికెట్లతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. 120 వికెట్ల మైలు రాయి అందుకునేందుకు నాథన్ లయన్‌కు 2 వికెట్లు మాత్రమే అవసరం. బ్రిస్బేన్ టెస్ట్‌లో అశ్విన్ కంటే ముందే నాథన్ లయన్ ఈ ఫీట్ సాధించే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రవిచంద్రన్ అశ్విన్ ఇప్పటి వరకు 23 మ్యాచ్‌లు ఆడి 115 వికెట్లు తీసాడు. టీమిండియా దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే 20 మ్యాచ్‌ల్లో 111 వికెట్లు పడగొట్టాడు. హర్భజన్ సింగ్ 18 మ్యాచ్‌ల్లో 95 వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా 16 మ్యాచ్‌ల్లో 85 వికెట్లు తీసాడు. బ్రిస్బేన్ టెస్ట్‌లో అశ్విన్ ఆడుతాడా? లేదా? అనేది సందేహంగా మారింది. ఈ ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభారంభం చేసిన టీమిండియా.. ఆ జోరును మాత్రం కొనసాగించలేకపోయింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 295 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. తొలి టెస్ట్ తుది జట్టులో చోటు దక్కించుకోని అశ్విన్.. రెండో టెస్ట్ ఆడాడు. కానీ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 18 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఈ క్రమంలోనే బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన వాషింగ్టన్ సుందర్‌ను బ్రిస్బేన్ టెస్ట్ ఆడించే అవకాశం ఉంది. అయితే బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో పేసర్లతో పాటు స్పిన్నర్లు కూడా కీలకం కానున్నారు. ఈ యాంగిల్‌లో టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచన చేస్తే స్పెషలిస్ట్ స్పిన్నర్ అయిన అశ్విన్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అశ్విన్‌ను బౌలింగ్ రొటేషన్ కోసం కూడా వినియోగించవచ్చు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com